# తొలివార్త
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL/25/A0357
ప్రజా గళం మా కలం.....
www.tolivaartha.com
www.epaper.tolivaartha.com



best deal
HEALTH & WEALTH
"అవకాశాలను సృష్టించడం, ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించడం."
We create opportunities | 9640707117 (What's up only)



ప్రచురణ : రంగారెడ్డి ఎడిటర్ : లింగాల నరేందర్ గౌడ్ సంపుటి : 02 సంచిక : 159 బుధవారం 14 - 10 - 2026 వెల : 4/- పేజీలు : 08
Published From : Rangareddy , Circulated at : Hyderabad, Medchal, Malkajgiri, Suryapet, Nalgonda, Jangaon Khammam, Mahaboobnagar, Narayanpet, Warangal , Mancherial




## సింహాలతో సీతక్క సవారీ

- దక్షిణాఫ్రికాలో సఫారీ వీడియో వైరల్
- దక్షిణాఫ్రికా పర్యటనలో మంత్రి సీతక్క
- సింహాల సఫారీలో వాటి వెంటే ధైర్యంగా నడిచిన దృశ్యాలు
- ఆమె ధైర్యాన్ని కొనియాడుతున్న నెటిజన్లు
- ఆదివాసీ నేపథ్యమే దీనికి కారణమంటూ ప్రశంసల వెల్లువ

**తొలివార్త, హైదరాబాద్, అక్టోబర్ 13 :** తెలంగాణ మంత్రి సీతక్క ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్గా - మిగతా 2 లో

# రెండు ఎమ్మెల్సీ స్థానాలు గెలవాల్సిందే

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- నేతలకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం
- ఢిల్లీలోని రేవంత్ రెడ్డి నివాసంలో నేతలతో సమీక్ష సమావేశం నిర్వహించారు
- ఢిల్లీలో అందుబాటులో ఉన్న నేతలతో పీసీసీ అధ్యక్షుడితో కలిసి సమావేశమయ్యారు
- ఢిల్లీలోని సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో నేతలతో సమీక్ష సమావేశం



**తొలివార్త, హైదరాబాద్, అక్టోబర్ 13 :** తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న కరవు, విద్యుత్ కొరత, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు తదితర అంశాలపై నేతలతో సీఎం రేవంత్ రెడ్డి చర్చించారు. ఢిల్లీలోని రేవంత్ రెడ్డి నివాసంలో నేతలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఢిల్లీలో అందుబాటులో ఉన్న నేతలతో సీఎం, పీసీసీ అధ్యక్షుడు సమావేశమయ్యారు. గంటకుపైగా కొనసాగిన సమావేశంలో వివిధ అంశాలు చర్చకు వచ్చాయి. ఈ సమావేశంలో మంత్రులు, ఎమెల్యేలు సైతం పాల్గొన్నారు.గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికలను తేలికగా తీసుకోవద్దని, రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల గెలుపే లక్ష్యంగా పని చేయాలని మంత్రులకు, ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌లు దిశానిర్దేశం చేశారు. ఎవరి పరిధిలో వాళ్లు గట్టిగా పని చేయాలని, పట్టభద్రుల ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దని సీఎం స్పష్టం చేశారు. ఓటర్ల నమోదు నుంచి పోలింగ్ వరకు ప్రతి విషయంలోనూ ప్రత్యేక దృష్టి - మిగతా 2 లో

# ఢిల్లీలో ఒక నీతి.. తెలంగాణలో మరో నీతా?



- కాంగ్రెస్‌పై కిషన్ రెడ్డి ఆగ్రహం
- ప్రజాస్వామ్య హక్కులపై కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి - కిషన్ రెడ్డి
- ఢిల్లీలో కాంగ్రెస్ నిరసనలను అడ్డుకోవడం లేదన్న కేంద్ర మంత్రి
- తెలంగాణలో బీజేపీ నేతలను గృహ నిర్బంధం చేస్తున్నారని ఆరోపణ

**తొలివార్త, హైదరాబాద్, అక్టోబర్ 13 :** ప్రజాస్వామ్య హక్కుల విషయంలో కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. ఢిల్లీలో కాంగ్రెస్ నేతలు స్వేచ్ఛగా - మిగతా 2 లో

# ఉగ్రవాదంపై భారత్ వెనక్కి తగ్గదు



2 లో..

- వారికి ఆశ్రయం లేకుండా చూడాలి
- BIMSTEC దేశాలకు అమిత్ షా పిలుపు
- ఉగ్రవాదంపై భారత్ జీరో టాలరెన్స్ విధానాన్ని అనుసరిస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు
- ఉగ్రవాదులకు ఎక్కడా ఆశ్రయం లేకుండా చూడాలని BIMSTEC దేశాలకు పిలుపునిచ్చారు

# ఇంద్రకీలాద్రిపై తమిళనాడు సీఎం విజయ్

- కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు
- విజయవాడ ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మను దర్శించుకున్న సీఎం విజయ్
- ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన విజయ్
- ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికిన అర్చకులు



**తొలివార్త,అమరావతి, అక్టోబర్ 13 :** తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ మంగళవారం విజయవాడలో పర్యటించారు. ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన ఆయన, ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. - మిగతా 2 లో

# సింగరేణి కార్మికులకు దసరా ధమాకా



- ఒక్కొక్కరికి రూ.1.53 లక్షల వరకు బోనస్!
- సింగరేణి పర్మినెంట్, కాంట్రాక్టు కార్మికులకు దసరా బోనస్
- కాంట్రాక్టు కార్మికులకు ఒక్కొక్కరికి రూ.5,500 చెల్లింపు
- పర్మినెంట్ కార్మికులకు లాభాల్లో 34 శాతం వాటా
- అర్హులైన పర్మినెంట్ కార్మికులకు గరిష్ఠంగా రూ.1,53,913
- పండుగకు ముందే ఖాతాల్లో బోనస్ జమ చేయనున్న యాజమాన్యం

**తొలివార్త, హైదరాబాద్, అక్టోబర్ 13 :** దసరా పండుగ వేళ సింగరేణి కార్మికులకు తీపి కబురు అందింది. సంస్థలో పనిచేస్తున్న శాశ్వత కార్మికులతో పాటు కాంట్రాక్టు వారికీ బోనస్ ప్రకటించారు. కాంట్రాక్టు కార్మికులకు ఒక్కొక్కరికి రూ.5,500 చొప్పున చెల్లించనున్నారు. మరోవైపు సంస్థ నికర లాభాల్లో 34 శాతం వాటాను పర్మినెంట్ కార్మికులకు పంపిణీ చేయనున్నారు. దీంతో సింగరేణి కార్మికుల ఇళ్లలో పండుగ సందడి నెలకొంది.సింగరేణి సాధించిన - మిగతా 2 లో

# స్టార్‌లింక్‌కు అనుమతులు ఆపండి

- కేంద్రానికి ఆరెస్సెస్ అనుబంధ సంస్థ విజ్ఞప్తి
- స్టార్‌లింక్ బ్రాడ్‌బ్యాండ్ సేవలకు అనుమతులు నిలిపివేయాలని కేంద్రానికి విజ్ఞప్తి
- ఎలాన్ మస్క్ వ్యాఖ్యలు బాధ్యతారహితమన్న స్వదేశీ జాగరణ్ మంచ్
- జాతీయ భద్రత దృష్ట్యా స్టార్‌లింక్‌ను నిరోధించే హక్కు భారత్‌కు ఉందని స్పష్టీకరణ
- విదేశీ కంపెనీకి బదులు దేశీయ సేవలను ప్రోత్సహించాలని సూచన

**తొలివార్త,ఢిల్లీ, అక్టోబర్ 13 :** ప్రముఖ పారిశ్రామికవేత్త ఎలాన్ మస్క్‌కు చెందిన 'స్టార్‌లింక్' శాటిలైట్ బ్రాడ్‌బ్యాండ్ సేవలకు భారత్‌లో - మిగతా 2 లో

# సీట్ల సర్దుబాటుపై కసరత్తు

- పంపకాలపై కొనసాగుతున్న కూటమి నేతల చర్చలు
- కూటమిలో స్థానిక ఎన్నికల సీట్ల సర్దుబాటుపై ముఖ్యమంత్రి చంద్రబాబు కసరత్తు చేస్తున్నారు
- ఈ క్రమంలో జనసేన అధినేత పవన్‌తో, ఆ పార్టీ నేతలతో టీడీపీ నేతలు చర్చలు జరిపారు



**తొలివార్త,అమరావతి, అక్టోబర్ 13 :** కూటమిలో స్థానిక ఎన్నికల సీట్ల సర్దుబాటు పంచాయితీ ఇంకా కొలిక్కి రాలేదు. ఈ అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు కసరత్తు చేస్తున్నారు. జనసేన సీట్ల లెక్కలు తేల్చాక బీజేపీతో చర్చలకు వెళ్లాలని నిర్ణయించారు. జనసేన అధినేత పవన్‌తో, ఆ పార్టీ నేతలతో టీడీపీ నేతలు చర్చలు జరిపారు. ఆ చర్చల సారాంశాన్ని అనంతరం చంద్రబాబుకు వివరించారు.కూటమిలో స్థానిక ఎన్నికల సీట్ల సర్దుబాటు విషయమై చర్చోపచర్చలు సాగుతున్నాయి. కూటమి ఐక్యతను కాపాడుకుంటూ, గెలుపు అవకాశాలకు ప్రాధాన్యమిస్తూ సీట్ల పంపకాన్ని పూర్తి చేయడం మూడు పార్టీలకు కీలకంగా మారింది. తొలుత సీఎం చంద్రబాబుతో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు - మిగతా 2 లో

# అమరావతిలో మరో కీలక అడుగు



- క్వాంటమ్ వ్యాలీ ట్విన్ టవర్స్‌కు శంకుస్థాపన
- ఆంధ్రప్రదేశ్ రాజధానిలో క్వాంటమ్ వ్యాలీ సిద్ధమైతే సుమారు 25 వేల మందికి ఉద్యోగాలు వస్తాయని మంత్రి నారాయణ తెలిపారు
- ట్విన్ టవర్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు

**తొలివార్త,అమరావతి, అక్టోబర్ 13 :** అమరావతి క్వాంటం వ్యాలీ ట్విన్ టవర్స్ నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ శంకుస్థాపన చేశారు. అత్యాధునిక క్వాంటం టెక్నాలజీ కేంద్రంగా రూపుదిద్దుకోనున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ద్వారా రాజధాని - మిగతా 2 లో



## నామినేటెడ్ పదవుల్లో ఉన్న వారికి గుడ్ న్యూస్

- పదవీకాలం పెంచిన ఏపీ ప్రభుత్వం
- వివిధ కార్పొరేషన్లలో నామినేటెడ్ పదవుల కాలపరిమితి పొడిగింపు
- మరో రెండు నెలల పాటు పదవీకాలం పెంచుతూ ప్రభుత్వ ఉత్తర్వులు
- సంక్షేమ, అభివృద్ధి పనుల కొనసాగింపు కోసమే ఈ నిర్ణయం అన్న ప్రభుత్వం

**తొలివార్త,అమరావతి, అక్టోబర్ 13 :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని పలు ప్రభుత్వ కార్పొరేషన్లు, బోర్డులు, ఇతర సంస్థల్లో నామినేటెడ్ పోస్టుల పదవీకాలాన్ని మరో రెండు నెలల పాటు పొడిగించింది. ఈ మేరకు సంబంధిత శాఖల అధికారులు ఈరోజు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో ఛైర్మన్లు, డైరెక్టర్లు, ఇతర నామినేటెడ్ పదవుల్లో ఉన్నవారు - మిగతా 2 లో

# సంపాదకీయం

## ఆచి తూచి 'రిజర్వ్' అడుగు!



నిత్యం చోటుచేసుకునే జాతీయ, అంతర్జాతీయ పరిణామాలూ, ప్రకృతి వైపరీత్యాలూ, వాటి పర్యవసానంగా ఏర్పడగల ఆర్థిక సంక్షోభాలపై దృష్టి పెట్టడమే, కలత పడటమే... అందుకు విరుగుడు ఆలోచించటమే రిజర్వ్ బ్యాంకు అసలు పని. గత కొన్ని నెలలుగా జరుగుతున్న పరిణామాలను గమనిస్తున్న ఆర్థికరంగ నిపుణులు రిజర్వ్ బ్యాంకు రెపో రేటు పెంచకతప్పదని అంచనా వేస్తున్నారు. నిజానికి ఆ విషయంలో కొంత ఆలస్యం అయిందన్నది కూడా వారి విశ్లేషణ. ఏమైతేనేం...రెపో రేటును పావు శాతం పెంచుతూ బ్యాంకు ద్రవ్య విధాన సంఘం(ఎంపీసీ) భేటీ బుధవారం నిర్ణయం తీసుకుంది. దీనివల్ల గృహ, వాహన, వ్యక్తిగత, కార్పొరేట్ రుణాలపై వడ్డీ రేట్లు బాగా పెరుగుతాయి. మధ్యతరగతి జీవులు ఈఎంఐలకు అధికంగా చెల్లించకతప్పదు. మూడేళ్ల క్రితం రెపో రేటు పెంచాక ఇదే మొదటి పెంపు. ఇన్నాళ్లూ రెపో రేటులో ఎలాంటి మార్పు లేకుండా కొనసాగించటం... అటుపై కొంచెం కొంచెం తగ్గించుకుంటూ రావటమే అందరూ చూశారు.మొత్తానికి వడ్డీ రేటు 5.25 శాతం దగ్గర స్థిరపడింది. పావు శాతం పెంచటంతో ఇప్పుడది 5.50 శాతానికి చేరింది. కానీ ఇదింకా పెరుగుతుందన్న సంకేతాలిచ్చింది. మూడేళ్ల తటస్థంనుంచి 'క్రమానుగత కఠిన విధానం' దిశగా కదులుతున్నట్టు తెలిపింది. దసరా పండుగ సంరంభం సమీపిస్తుండగా తీసుకున్న ఈ నిర్ణయం సహజంగానే వినియోగదారుల కొనుగోలుశక్తిపై ప్రభావం చూపుతుంది. దాని తీవ్రత మరీ ఎక్కువ ఉండరాదని పావు శాతం పెంపునకు పరిమితమైంది.డోనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడయ్యాక తీసుకుంటున్న నిర్ణయాలు అన్ని దేశాల ఆర్థికవ్యవస్థలనూ తలకిందులు చేస్తున్నాయి. విచక్షణారహితంగా విధిస్తున్న అదనపు సుంకాలు మనతో సహా ప్రపంచ దేశాలను కలవరపెడుతున్నాయి. ముడి చమురు ధరలు ఆకాశాన్నంటడానికి దారితీసిన పశ్చిమాసియా సంక్షోభం కూడా ఆయన పుణ్యమే. నేనున్నానంటూ సూపర్ ఎల్ నినో కూడా ఇప్పుడే వచ్చిపడింది. సాగురంగాన్ని అది తీవ్రంగా దెబ్బతీస్తోంది.వీటన్నిటివల్లా కనుచూపు మేరలో ఆశాజనకమైన పరిస్థితుల జాడ ఉండబోదని అందరికీ తెలుస్తూనే ఉంది. ఆహారధాన్యాల ధరలు అలా పైపైకి పోవటమే తప్ప కిందికి దిగొస్తున్న దాఖలా లేదు. రూపాయి పతనం ఎన్నడూ లేనంతగా ఉంది. ద్రవ్యోల్బణం పెరగటంతో నిజ వేతనాలు గణనీయంగా పడిపోయాయి. మార్కెట్‌కి వెళ్లడం పాపం... జేబు ఖాళీ అవుతోంది. మధ్యతరగతి ఆదాయాలు పడిపోతుంటే... నిరుద్యోగ భూతం భయపెడుతోంది.స్టాక్ మార్కెట్లు సరేసరి. గత తొమ్మిది నెలల్లో విదేశీ సంస్థాగత మదుపుదార్లు 4 లక్షల కోట్ల రూపాయలుపైగా వెనక్కు తీసుకున్నారని అంచనా. ఈ ఏడాది తొలి త్రైమాసికంలో వృద్ధి రేటు అంచనాలను దాటి 7.8 శాతానికి గెంతడం అందరినీ ఆశ్చర్యపరిచింది. అంతర్జాతీయంగా సంక్షోభం ఉన్నా మన ఆర్థిక వ్యవస్థ నిలకడగా ఉండటమే కాదు...మెరుగైన దోవన వెళ్తున్నదని కేంద్రం ప్రకటించింది. మొన్న ఆగస్టుకు ద్రవ్యోల్బణం 4.82 శాతం ఉన్నదని లెక్కేశారు.మరి అప్పుడే రెపో రేటు పెంచాల్సివుండగా ఎందుకు ఆగినట్టని ఆర్థిక రంగ నిపుణులు వేస్తున్న ప్రశ్న హేతుబద్ధమైనదే. పరిస్థితులు బాగులేవన్నది నిజమే అయినా... ఆగస్టునాటికీ, ఇప్పటికీ వచ్చిన గణనీయమైన మార్పేమీ లేదు. సరఫరాకు సంబంధించిన ఒత్తిళ్లు లేదా డిమాండ్ పరమైన ఒత్తిళ్లు ఉన్నప్పుడే ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ప్రస్తుతం ఆ రెండూ లేవు. అయినా రేటు పెంచటమంటే ముందు జాగ్రత్త అనుకోవాలి.వృద్ధి రేటు లెక్క సరికాదని విభేదించినవారు గణనీయంగానే ఉన్నారు. ఆ మాటెలావున్నా 7.8 శాతం వృద్ధి రేటు అనేది నిర్భయంగా రెపో రేటు పెంచటానికి ఏ సెంట్రల్ బ్యాంకుకైనా అనువైనది. అది నేలచూపులు చూస్తుంటే పెంచితే అన్ని రకాల రుణాలపైనా వడ్డీ రేట్లు పెరిగి జనం మరింత కుంగుతారు. ఇలా బాగున్న వాతావరణమే పెంపుదలకు అనుకూలమని బ్యాంక్ భావించటంలో ఆశ్చర్యమేమీ లేదు. అయితే ఈ పెంపు ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేస్తుందా లేదా అన్నది చెప్పలేం. అదనపు లిక్విడిటీని అదుపు చేయటంద్వారా అది సాధ్యమేనని ఎంపీసీలోని మెజారిటీ సభ్యులు భావించారు. చూద్దాం... ఏమవుతుందో!

# సీట్ల సర్దుబాటుపై కసరత్తు

మొదటిపేజీ తరువాయి - పల్లా శ్రీనివాసరావు, మంత్రి రామానాయుడుతో సమావేశమై చర్చించారు. ఆ తర్వాత పల్లా శ్రీనివాసరావు, మంత్రి నిమ్మల రామానాయుడు జనసేన కార్యాలయానికి వెళ్లారు. పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్, ఎంపీ లింగమనేని, ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్, చిల్లపల్లి శ్రీనివాస్?తో సమావేశమయ్యారు. మున్సిపల్ ఎన్నికల్లో సీట్ల పంపకాలపై వీరి మధ్య ప్రధానంగా చర్చ సాగింది.జనసేన నేతలతో భేటీ అనంతరం ఉండవల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయానికి పల్లా శ్రీనివాస్, నిమ్మల రామానాయుడు వెళ్లారు. జనసేన అధినేత, ఆ పార్టీ నేతలతో జరిగిన చర్చల సారాంశాన్ని సీఎంకు వివరించారు. జనసేన చేసిన ప్రతిపాదనలపై సీఎం వద్ద చర్చించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ సీఎం చంద్రబాబును ఉదయం కలిసి సీట్ల సర్దుబాటుపై మాట్లాడారు. మరోసారి సమావేశం కావాలని నిర్ణయించారు. 8 గంటలకు కూటమి నేతలు సీఎం నివాసంలో భేటీ కానున్నారు. ఏ పార్టీకి ఎన్ని సీట్లు, కీలక ప్రాంతాల్లో అభ్యర్థుల ఎంపికపై ఈ సమావేశంలో స్పష్టత వచ్చే అవకాశముంది.

## నామినేటెడ్ పదవుల్లో ఉన్న వారికి గుడ్ న్యూస్

మొదటిపేజీ తరువాయి - తమ విధుల్లో కొనసాగనున్నారు.ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, పాలనాపరమైన అభివృద్ధి పనుల అమలుకు ఎలాంటి ఆటంకం కలగకుండా, వాటిని మరింత వేగవంతం చేసే లక్ష్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రస్తుతం పదవుల్లో ఉన్న నేతల పనితీరు, శాఖల మధ్య సమన్వయం ఆధారంగా ఈ పొడిగింపు వర్తిస్తుందని తెలుస్తోంది.ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై పలువురు కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లు హర్షం వ్యక్తం చేశారు. తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ఈ పొడిగింపు కాలంలో ప్రజాసేవలో మరింత చురుగ్గా పనిచేస్తామని వారు తెలిపారు. ఈ పొడిగింపుతో అభివృద్ధి పనుల కొనసాగింపునకు మార్గం సుగమం అయిందని పేర్కొన్నారు.

## ఇంద్రకీలాద్రిపై తమిళనాడు సీఎం విజయ్

మొదటిపేజీ తరువాయి - ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు.చెన్నై నుంచి ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న ఆయన, అక్కడి నుంచి నేరుగా ఇంద్రకీలాద్రికి బయలుదేరారు. ఆలయానికి చేరుకున్న సీఎం విజయ్‌కు అర్చకులు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆయన అమ్మవారిని దర్శించుకోగా, పండితులు వేదాశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలను అందజేశారు.విజయ్ ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి రాష్ట్రానికి రావడంతో విజయవాడ నగరంలో కోలాహలం నెలకొంది. ఆయన రాకను తెలుసుకున్న అభిమానులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో గన్నవరం విమానాశ్రయానికి తరలివచ్చారు. ఆయన కాన్వాయ్‌ను అనుసరిస్తూ అభిమానులు తమ ఉత్సాహాన్ని చాటుకున్నారు.

## ఢిల్లీలో ఒక నీతి.. తెలంగాణలో మరో నీతా?

మొదటిపేజీ తరువాయి - నిరసనలు చేస్తుంటే అనుమతిస్తున్నామని, కానీ కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో మాత్రం బీజేపీ నేతల నిరసనలను ఉక్కుపాదంతో అణచివేస్తున్నారని ఆయన ఆరోపించారు.తెలంగాణలో రైతుల సమస్యలు, పోలీసు నియామకాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల వంటి ప్రజా సమస్యలపై నిరసన తెలిపేందుకు ప్రయత్నిస్తే, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుతో సహా పలువురు నేతలను గృహ నిర్బంధం చేస్తున్నారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా పర్యటిస్తూ ప్రధాని మోదీని, ఎన్నికల సంఘాన్ని, న్యాయవ్యవస్థను, సైన్యాన్ని విమర్శిస్తున్నా ఆయన హక్కులను కేంద్ర ప్రభుత్వం ఎన్నడూ అడ్డుకోలేదని స్పష్టం చేశారు.ఢిల్లీలో కాంగ్రెస్ నేతలకు ఉన్న ప్రజాస్వామ్య హక్కులు... తెలంగాణలోని బీజేపీ నేతలకు ఎందుకు ఉండవు? అని ఆయన సూటిగా ప్రశ్నించారు. చేతిలో రాజ్యాంగం పట్టుకుంటే సరిపోదని, అధికారంలో ఉన్నప్పుడు దానిని ఆచరించాలని హితవు పలికారు. 1975లో ఎమర్జెన్సీ విధించి ప్రతిపక్ష నేతలను జైళ్లలో పెట్టిన చరిత్ర కాంగ్రెస్‌దని ఆయన గుర్తుచేశారు.

# అమరావతిలో మరో కీలక అడుగు

మొదటిపేజీ తరువాయి - ప్రాంతంలో సుమారు 25 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారు.అమరావతిని గ్లోబల్ టెక్ హబ్‌గా మార్చే దిశగా మరో భారీ అడుగు వేశారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో సాంకేతిక విప్లవానికి నాంది పలుకుతూ 'క్వాంటం వ్యాలీ' ప్రాజెక్టులో అత్యంత కీలకమైన ఘట్టం ఆవిష్కృతమైంది. ఉద్దండరాయునిపాలెంలో సుమారు 50 ఎకరాల విస్తీర్ణంలో రూపుదిద్దుకుంటున్న క్వాంటం వ్యాలీ 11 ఎకరాల స్థలంలో నిర్మించనున్న ఐకానిక్ ట్విన్ టవర్స్ పనులకు మంత్రి పి. నారాయణ మంగళవారం భూమిపూజ చేశారు. మొత్తం 37,48,847 చదరపు అడుగుల విస్తీర్ణంతో కలిగిన ఈ టవర్లను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో నిర్మించనున్నారు.క్వాంటం వ్యాలీలో మొత్తం ఎనిమిది టవర్లను నిర్మించాలని తలపెట్టామని, అందులో భాగంగానే ఈ మొదటి రెండు టవర్ల నిర్మాణం ప్రారంభమైందని వివరించారు. రక్షణ, వైద్యం, బ్యాంకింగ్ రంగాలతో



పాటు ప్రకృతి వైపరీత్యాల నష్ట నివారణలో క్వాంటం కంప్యూటింగ్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు."అమరావతి రాజధాని ప్రాంతంలోని 'క్వాంటం వ్యాలీ' ప్రాజెక్ట్ కోసం 50 ఎకరాల భూమిని కేటాయించి, ఎనిమిది టవర్లను నిర్మించాలని ముఖ్యమంత్రి ప్రణాళిక రూపొందించారు. అదే సమయంలో, క్వాంటం వ్యాలీ మిషన్ నిర్వహణ కోసం ఒక భవన నిర్మాణం విజయవంతంగా సాగుతోంది. ఇది పూర్తయ్యాక, అక్కడ మిషన్‌కు సంబంధించిన పరికరాలను ఏర్పాటు చేయవచ్చు. మొత్తం ఎనిమిది భవనాలకు సంబంధించిన నమూనాలు (డిజైన్లు) సిద్ధం చేశాం. వాటిలో రెండింటికి ఈ రోజు శంకుస్థాపన జరిగింది.గత నెలలో కురిసిన భారీ వర్షాల వల్ల కొంత అంతరాయం కలిగింది. ప్రస్తుతం పనులు వేగవంతం అయ్యాయి. ప్రతి రెండు నెలలకు ఆరు అంతస్తుల చొప్పున నిర్మాణం పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తామని మంత్రి నారాయణ ఎక్స్ ద్వారా తెలిపారు. అసెంబ్లీ, హైకోర్టు పునాది పనులతో పాటు ప్రజా ప్రతినిధుల నివాసాల నిర్మాణాలు కూడా చివరి దశకు చేరాయని, నవంబర్ 11 తర్వాత వీటి ప్రారంభోత్సవాలు వరుసగా ఉంటాయని మంత్రి ప్రకటించారు.

## స్టార్‌లింక్‌కు అనుమతులు ఆపండి

మొదటిపేజీ తరువాయి - అనుమతులు మంజూరు చేయవద్దని, ఇందుకు సంబంధించిన ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని ఆరెస్సెస్ అనుబంధ సంస్థ స్వదేశీ జాగరణ్ మంచ్ (ఎస్‌జేఎం) కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. అనుమతుల జాప్యంపై ఎలాన్ మస్క్ భారత ప్రభుత్వం, వ్యాపార వర్గాలను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ఎస్‌జేఎం, ఇవి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నాలని ఆరోపించింది.ఈ అంశంపై స్వదేశీ జాగరణ్ మంచ్ జాతీయ కో-కన్వీనర్ అశ్వినీ మహాజన్ మాట్లాడుతూ, "భారత్‌లో అనుమతుల జాప్యంపై ఎలాన్ మస్క్ చేసిన వ్యాఖ్యలు అత్యంత బాధ్యతారహితమైనవి. వాణిజ్య కార్యకలాపాల కోసం అనుమతులు కోరిన సంస్థ, ఆ ప్రక్రియ కొనసాగుతుండగానే ప్రభుత్వంపై, దేశీయ వ్యాపార వర్గాలపై విమర్శలు చేయడం సమంజసం కాదు. నిబంధనల ప్రకారం అనుమతులు పొందకుండా, ప్రత్యామ్నాయ మార్గాల్లో ఒత్తిడి పెంచే ప్రయత్నంగా ఇది కనిపిస్తోంది" అని విమర్శించారు."జాతీయ భద్రతకు సంబంధించిన అంశాల్లో ఏమాత్రం రాజీ పడకూడదు. ఉక్రెయిన్, ఇరాన్, రష్యా, చైనా, తైవాన్ వంటి పలు దేశాల్లో స్టార్‌లింక్ సేవలు ఇప్పటికే వివాదాస్పదమయ్యాయి. ఈ నేపథ్యంలో, జాతీయ భద్రత దృష్ట్యా స్టార్‌లింక్‌ను నిరోధించే పూర్తి హక్కు భారత్‌కు ఉంది. మన నిర్ణయం అమెరికా వంటి వాణిజ్య భాగస్వాములకు సైతం ఒక స్పష్టమైన సందేశాన్ని పంపుతుంది" అని మహాజన్ పేర్కొన్నారు.ఒకవేళ జాతీయ భద్రత కారణాలతో స్టార్‌లింక్‌కు అనుమతులు నిరాకరిస్తే, స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను ప్రోత్సహించేందుకు గొప్ప అవకాశం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. దీనివల్ల దేశంలోని మారుమూల ప్రాంతాలకు సైతం మన సొంత సాంకేతికతతో ఇంటర్నెట్ సేవలను అందించవచ్చని సూచించారు. ప్రస్తుతం స్టార్‌లింక్ దరఖాస్తు ప్రభుత్వ పరిశీలనలో ఉన్న తరుణంలో, ఎస్‌జేఎం చేసిన ఈ విజ్ఞప్తి ప్రాధాన్యత సంతరించుకుంది.

## సింగరేణి కార్మికులకు దసరా ధమాకా

మొదటిపేజీ తరువాయి - నికర లాభాల్లో 34 శాతాన్ని పర్మినెంట్ కార్మికులకు బోనస్‌గా అందించాలని యాజమాన్యం నిర్ణయించింది. ఈ మేరకు అర్హులైన ప్రతి కార్మికుడికి గరిష్ఠంగా రూ.1,53,913 వరకు అందనుంది. పండుగకు ముందే ఈ మొత్తాన్ని కార్మికుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్లు యాజమాన్యం వెల్లడించింది.గతేడాది తరహాలోనే ఈసారి కూడా కాంట్రాక్టు కార్మికులకు బోనస్ అందించనున్నారు. ఒక్కొక్కరికి రూ.5,500 చొప్పున చెల్లించనున్నారు. దీంతో సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల కుటుంబాల్లోనూ దసరా ఆనందం నిండనుంది.బొగ్గు గనుల్లో రేయింబవళ్లు శ్రమిస్తూ సంస్థ అభివృద్ధికి తోడ్పడుతున్న కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నామని యాజమాన్యం పేర్కొంది. పండుగ వేళ బోనస్ ప్రకటనతో కార్మికుల్లో సంతోషం వ్యక్తమవుతోంది.

## రెండు ఎమ్మెల్సీ స్థానాలు గెలవాల్సిందే

మొదటిపేజీ తరువాయి - పెట్టాలని రేవంత్ రెడ్డి నాయకులకు సూచించారు.నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల పట్టభద్రుల స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, హైదరాబాద్ రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల పట్టభద్రుల స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా సామా రామ్మోహన్ రెడ్డిలు పోటీ చేస్తున్నారు. ఇప్పటికే ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని ప్రారభించడంతోపాటు ఆయా నాయకులతో సమావేశమవుతూ తమ గెలుపునకు కృషి చేయాలని కోరుతున్నారు.మంత్రులు, ఎమ్మెల్యేలతో గంటకు పైగా జరిగిన సమీక్ష సమావేశంలో పట్టభద్రుల ఎన్నికలతోపాటు రాష్ట్రంలోని కరవు పరిస్థితులు, విద్యుత్తు కొరత లాంటి అంశాలు కూడా చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ అంశాలపై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విమర్శలను ఎక్కడికక్కడ తిప్పి కొట్టాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఎన్నికలు జరుగుతున్న ఆరు ఉమ్మడి జిల్లాల ఇన్‌ఛార్జ్ మంత్రులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు సమన్వయంతో పని చేయాలని, రెండు స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించేలా ఇప్పటి నుంచే కార్యాచరణతో ముందుకెళ్లాలని సీఎం సూచించారు. పలు అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌లు నేతలకు దిశానిర్దేశం చేశారు.

## సింహాలతో సీతక్క సవారీ

మొదటిపేజీ తరువాయి - మారారు. ఆమె దక్షిణాఫ్రికా పర్యటనలో భాగంగా సింహాల సఫారీకి వెళ్లగా, అక్కడ సింహాల వెంటే ఎంతో ధైర్యంగా నడుస్తున్న వీడియో ఒకటి ఇప్పుడు నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఆమె సాహసాన్ని చూసి నెటిజన్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.మంత్రి సీతక్క ఇటీవల దక్షిణాఫ్రికాలో పర్యటించారు. అక్కడి తెలంగాణ సంఘం ఆహ్వానం మేరకు బతుకమ్మ వేడుకల్లో పాల్గొనేందుకు ఆమె వెళ్లారు. దీంతో పాటు, ఎల్ నినో ప్రభావంతో తెలంగాణ రైతులు ఎదుర్కొంటున్న నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని, తక్కువ నీటితో ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అధ్యయనం చేయడానికి కూడా ఈ పర్యటనను ఉపయోగించుకున్నారు.తన అధికారిక పర్యటనలో భాగంగా ఆమె ఓ లయన్ సఫారీని సందర్శించారు. ఈ సందర్భంగా కొన్ని సింహాలు వారు ప్రయాణిస్తున్న వాహనం వద్దకు రావడం, ఆ తర్వాత సీతక్క చేతిలో ఓ కర్ర పట్టుకుని రెండు సింహాల వెనుక ఎంతో ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో నడుస్తూ కనిపించడం వంటి దృశ్యాలు ఈ వీడియోలో ఉన్నాయి. ఈ క్లిప్‌ను ఆమె తన సోషల్ మీడియాలో పంచుకోవడంతో అది మరింత వేగంగా వ్యాపించింది.ఈ వీడియో చూసిన నెటిజన్లు మంత్రి సీతక్క ధైర్యాన్ని కొనియాడుతున్నారు. ఆమె ఆదివాసీ నేపథ్యం, రాజకీయాల్లోకి రాకముందు నక్సలైట్ ఉద్యమంలో పనిచేసిన గతం వంటి అంశాలను గుర్తుచేసుకుంటూ, ఆ ధైర్యమే ఇక్కడ కనిపిస్తోందని కామెంట్లు పెడుతున్నారు. ఒకప్పుడు అడవుల్లో పోరాడిన ఆమె, ఇప్పుడు సింహాల మధ్య కూడా అంతే ధైర్యంగా నడవడంలో ఆశ్చర్యం లేదని పలువురు పేర్కొంటున్నారు. ఉన్నత చదువులు (పీహెచ్‌డీ, లా) చదివి, ప్రజా జీవితంలోకి వచ్చిన ఆమె ప్రస్థానాన్ని అభినందిస్తున్నారు.

# ఉగ్రవాదంపై భారత్ వెనక్కి తగ్గదు

మొదటిపేజీ తరువాయి - ఉగ్రవాదంపై పోరులో భారత్ ఎప్పుడూ వెనక్కి తగ్గదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని ఏమాత్రం సహించని విధానాన్ని అనుసరిస్తున్నామని తెలిపారు. BIMSTEC దేశాల్లో ఉగ్రవాదులకు ఆశ్రయం దొరకకుండా సభ్య దేశాలన్నీ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదులను దాచడం, వారికి శిక్షణ ఇవ్వడం, నిధులు సమకూర్చడం వంటి కార్యకలాపాలకు ఈ ప్రాంతంలో ఎలాంటి అవకాశం ఉండకూడదని చెప్పారు.దిల్లీలో మంగళవారం జరిగిన తొలి బిమ్‌స్టెక్ దేశాల హోంమంత్రుల సమావేశంలో అమిత్ షా మాట్లాడారు. సభ్య దేశాల మధ్య పరస్పర నమ్మకం, సహకారం ఉంటేనే ప్రాంతీయ భద్రతను మరింత బలోపేతం చేయగలమని తెలిపారు. ఒక దేశ భద్రతా వ్యవస్థ మరో దేశ భద్రతకు కూడా ఉపయోగపడేలా పనిచేయాలని సూచించారు. ఉగ్రవాదం వంటి సమస్యలను ఎదుర్కోవడంలో అన్ని దేశాలు ఒకే లక్ష్యంతో ముందుకు సాగాలని చెప్పారు.ఉగ్రవాదులు ఒక దేశం నుంచి మరో దేశానికి వెళ్లి దాక్కోవడం, అక్కడ స్థావరాలు ఏర్పాటు చేసుకోవడం, కొత్తవారిని నియమించుకోవడం, శిక్షణ ఇవ్వడం వంటి వాటిని అడ్డుకోవాలని అమిత్ షా అన్నారు. పొరుగు దేశాలపై దాడులకు ప్రణాళికలు వేయడం, వాటి కోసం వనరులను సమకూర్చుకోవడం వంటి చర్యలకు కూడా అవకాశం ఇవ్వకూడదని స్పష్టం చేశారు. ఉగ్రవాదం ఒక దేశానికే పరిమితమైన సమస్య కాదని, దాని ప్రభావం అనేక దేశాలపై ఉంటుందని ఆయన వ్యాఖ్యలు సూచిస్తున్నాయి.అందువల్ల ప్రతి దేశం తన భద్రతను మాత్రమే కాకుండా, ఇతర సభ్య దేశాల భద్రతను కూడా దృష్టిలో పెట్టుకుని పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఉగ్రవాదులను, వారి సహాయకులను గుర్తించేందుకు సభ్య దేశాల మధ్య సమాచార మార్పిడి పెరగాలని అమిత్ షా చెప్పారు. ఉగ్రవాదుల వివరాలు, వారికి సహకరించే వ్యక్తులు, నేర ముఠాలు, వారి ఆర్థిక లావాదేవీలు, సరిహద్దులు దాటి జరిగే కార్యకలాపాలకు సంబంధించిన సమాచారాన్ని సకాలంలో పంచుకోవాలని సూచించారు. ఇప్పటికే ఉన్న సంబంధిత సంస్థల ద్వారా ఈ సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవడం వల్ల ఉగ్రవాదంపై పోరును మరింత బలోపేతం చేయవచ్చని తెలిపారు.ఉగ్రవాదాన్ని అడ్డుకోవడంతోపాటు, దానికి అందుతున్న ఆర్థిక సహాయాన్ని నిలిపివేయడం కూడా ముఖ్యమని అమిత్ షా పేర్కొన్నారు. ఉగ్రవాదానికి నిధులు సమకూర్చే మార్గాలను గుర్తించి, వాటిని అడ్డుకోవాలని సభ్య దేశాలకు సూచించారు. వ్యవస్థీకృత నేరాలకు పాల్పడే ముఠాలపై కూడా కలిసి చర్యలు తీసుకోవాలని చెప్పారు. నేరాలకు పాల్పడిన వ్యక్తులను చట్టం ముందు నిలబెట్టేందుకు సభ్య దేశాలు పరస్పరం సహకరించుకోవాలని అన్నారు. ఆయా దేశాల చట్టాలు, కుదుర్చుకున్న ఒప్పందాలకు అనుగుణంగా న్యాయపరమైన సహాయం అందించుకోవడం, నిందితులను అప్పగించే విషయంలో సహకరించడం అవసరమని వివరించారు. ఇలాంటి చర్యల వల్ల నేరగాళ్లను పట్టుకోవడం సులభమవుతుందని తెలిపారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరో పెద్ద సమస్యగా మారిందని అమిత్ షా చెప్పారు. ఈ అక్రమ రవాణాను ఒక్క దేశం మాత్రమే అడ్డుకోలేదని, అన్ని దేశాలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. మాదకద్రవ్యాల అక్రమ వ్యాపారం ద్వారా వచ్చే డబ్బు నేర ముఠాలకు బలాన్ని ఇస్తోందని, అదే డబ్బును ఉగ్రవాద కార్యకలాపాలకు కూడా ఉపయోగిస్తున్నారని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల తయారీలో ఉపయోగించే రసాయనాలను అక్రమంగా మళ్లించడం, డార్క్ వెబ్ ద్వారా లావాదేవీలు జరపడం వంటి చర్యల వల్ల ఈ సమస్య మరింత



క్లిష్టంగా మారుతోందని చెప్పారు. ఈ సమస్యలను ఎదుర్కోవడానికి ఒక్కో దేశం విడివిడిగా ప్రయత్నించడం కాకుండా, మొత్తం ప్రాంతం ఒకటిగా భావించి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉగ్రవాదం, నేర ముఠాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా వంటి సమస్యలపై ఉమ్మడి కార్యాచరణ అవసరమని స్పష్టం చేశారు.BIMSTEC అంటే బే ఆఫ్ బెంగాల్ ఇనిషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్. బంగాళాఖాతం పరిసర ప్రాంతాల్లోని దేశాల మధ్య ఆర్థిక, సాంకేతిక సహకారాన్ని పెంచడం ఈ కూటమి ప్రధాన లక్ష్యం. భారత్, బంగ్లాదేశ్, భూటాన్, మయన్మార్, నేపాల్, శ్రీలంక, థాయ్‌లాండ్ ఈ కూటమిలో సభ్య దేశాలుగా ఉన్నాయి. దక్షిణాసియా, ఆగ్నేయాసియా దేశాలను కలిపే ఈ ప్రాంతంలో సుమారు 170 కోట్ల మంది ప్రజలు నివసిస్తున్నారు. ఇది ప్రపంచ జనాభాలో దాదాపు 22 శాతం. ఈ దేశాల ఉమ్మడి స్థూల దేశీయోత్పత్తి సుమారు 5 లక్షల కోట్ల డాలర్లుగా ఉంది. ఈ నేపథ్యంలో తొలి బిమ్‌స్టెక్ హోంమంత్రుల సమావేశం ప్రాంతీయ భద్రతకు ప్రాధాన్యం ఇచ్చింది.

# చంద్రబాబుతో తమిళనాడు సీఎం విజయ్ భేటీ

### నదుల అనుసంధానం, తాగునీటిపై చర్చ

### చంద్రబాబుతో తమిళనాడు సీఎం విజయ్ సమావేశమయ్యారు

### వివిధ అంశాలపై దాదాపు గంటన్నరపాటు చర్చించారు

### అనంతరం విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొనేందుకు వెళ్లారు



గోదావరి జలాలను కావేరీకి తరలించి దక్షిణాది రాష్ట్రాల్లో సాగు, తాగునీటి అవసరాలు తీర్చే లక్ష్యంతో ఏపీ సీఎం చంద్రబాబు, తమిళనాడు సీఎం విజయ్ కీలక చర్చలు జరిపారు. అమరావతిలోని నివాసంలో చంద్రబాబుతో విజయ్ భేటీ అయ్యారు. సుమారుగా గంటన్నరపాటు సాగిన ఈ సమావేశంలో గోదావరి - కావేరీ నదుల అనుసంధానం, చెన్నై తాగునీటి అవసరాలకు తెలుగు గంగ ద్వారా నీటి సరఫరా వంటి కీలక అంశాలపై ఇరువురు చర్చించారు.గోదావరి నుంచి కృష్ణాకు, అక్కడి నుంచి బొల్లాపల్లి రిజర్వాయర్‌కు, బొల్లాపల్లి నుంచి బనకచర్ల మీదుగా పెన్నాకు, కండలేరు ద్వారా కావేరీకి నీటిని తరలించే ప్రతిపాదనను ఏపీ ప్రభుత్వం ముందుకు తెస్తోంది. గోదావరి నుంచి వృథాగా సముద్రంలో కలుస్తున్న నీటిని సద్వినియోగం చేసుకుంటే దక్షిణాది రాష్ట్రాల్లో లక్షలాది మంది రైతులకు ప్రయోజనం కలుగుతుందని సీఎం చంద్రబాబు భావిస్తున్నారు. పొరుగు రాష్ట్రాల భాగస్వామ్యం, కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ భారీ ప్రాజెక్టును సాకారం చేయాలన్నది ఏపీ ప్రభుత్వ ఆలోచన. ఈ ప్రతిపాదనలపై చర్చించేందుకు తమిళనాడు సీఎం విజయ్ చొరవ తీసుకున్నారు.మరోవైపు, చెన్నై తాగునీటి అవసరాల కోసం తెలుగు గంగ ప్రాజెక్టు ద్వారా ఈ ఏడాది ఏపీ 4.08 టీఎంసీల నీటిని విడుదల చేసింది. తెలుగు గంగ నుంచి మరింత నీటిని విడుదల చేయాలని తమిళనాడు ప్రభుత్వం కోరుతుండగా నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నట్లు ఏపీ ప్రభుత్వం తెలిపింది. మానవీయ కోణంలో చెన్నై తాగునీటి అవసరాలకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేసింది. సమావేశానికి ముందు చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ విజయ్‌కు తమ నివాసం వద్ద సాదర స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛం అందించి, మంగళగిరి శాలువాతో సత్కరించారు. సమావేశం ముగిసిన అనంతరం ఇద్దరు ముఖ్యమంత్రులు కలిసి విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొనేందుకు వెళ్లారు.విజయ్ పర్యటనలో భాగంగా విజయవాడ చేరుకున్న ఆయనకు మంత్రి నారాయణ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, అధికారులు గన్నవరం విమానాశ్రయంలో స్వాగతం పలికారు. అనంతరం విజయ్? ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న ఆయనకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలకగా, ఎంపీ కేశినేని చిన్ని, దేవాదాయశాఖ కమిషనర్ రామచంద్రమోహన్ ఘనంగా ఆహ్వానించారు. ఆలయ ధ్వజస్తంభానికి మొక్కిన అనంతరం, అంతరాలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో విజయ్ పాల్గొన్నారు. వేదపండితులు ఆయనకు ఆశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. విజయ్‌ను చూసేందుకు ఆలయ పరిసరాల్లో అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి కేరింతలు కొట్టారు.

తొలివార్త
RNI : TGTEL/25/A0357
www.tolivartha.com
www.epaper.tolivartha.com



# సింగరేణి కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు

**కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు**





**భద్రాద్రి జిల్లా, అక్టోబర్ 13 ( తొలివార్త ):** సింగరేణి కార్మికులు, ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న కీలక నిర్ణయాలపై పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతూ, వారి ఆర్థిక భద్రత, ఉద్యోగ భద్రత, వైద్య సదుపాయాలు, గృహ వసతి తదితర అంశాలపై సానుకూల నిర్ణయాలు తీసుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క కి ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.మంగళవారం హైదరాబాద్‌లోని, ప్రజాభవన్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన నిర్వహించిన మీడియా సమావేశంలో సింగరేణి కార్మికుల సంక్షేమానికి సంబంధించి పలు కీలక నిర్ణయాలను ప్రకటించడం అభినందనీయమని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా కార్మికులు ఎదురుచూస్తున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడం కార్మిక కుటుంబాలకు ఎంతో ఊరటనిస్తుందని తెలిపారు.సింగరేణి కార్మికుల ఆదాయపు,పన్నుపై,కీలక,నిర్ణయం,సింగరేణి కార్మికులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఆదాయపు పన్ను సమస్యపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం,కార్మికులకు,పెద్ద,ఊరటనిస్తుందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. సింగరేణి సంస్థలోని ఉద్యోగులకు చెల్లిస్తున్న విధంగానే కార్మికులందరికీ కూడా సంస్థ నుంచే ప్రభుత్వానికి ఆదాయపు పన్ను చెల్లించాలని,ఉప,ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు ఆదేశించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.దీర్ఘకాలంగా కార్మికులను ఆర్థికంగా ప్రభావితం చేస్తున్న ఈ అంశంపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవడం, స్వాగతించదగినదని పేర్కొన్నారు. కార్మికుల వేతనాలపై పడుతున్న ఆదాయపు పన్ను భారాన్ని తగ్గించే ఈ నిర్ణయం అమలుతో వారికి ఆర్థికంగా ప్రయోజనం కలుగుతుందని, వారి కుటుంబాలకు మరింత భరోసా లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న తమ సమస్యకు పరిష్కారం లభించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవడంపై సింగరేణి కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. 15 రోజుల్లో పెండింగ్ కారుణ్య నియామకాలు పూర్తి సింగరేణిలో పెండింగ్‌లో ఉన్న సుమారు 250 నుంచి 300 మంది ఆధారిత ఉద్యోగుల నియామక ప్రక్రియను 15 రోజుల్లో పూర్తి చేసి, అర్హులకు నియామక ఉత్తర్వులు జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం కార్మిక కుటుంబాలకు,ఊరటనిస్తుందని ఎమ్మెల్యే,పాయం, వెంకటేశ్వర్లు, తెలిపారు. ఉద్యోగుల పేర్లలో మార్పులు, ఇతర వివరాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సుమారు 136 దరఖాస్తులను మానవీయ కోణంలో పరిశీలించి అర్హులకు న్యాయం చేయాలని నిర్ణయించడం, అభినందనీయమన్నారు. కరోనా సమయంలో లేదా ఇతర పరిస్థితుల్లో అనధికారిక గైర్హాజరు కారణంగా ఉద్యోగాలు కోల్పోయిన అర్హులైన కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి, నిబంధనల ప్రకారం తిరిగి ఉద్యోగాల్లో చేరేందుకు ఒకసారి అవకాశం కల్పించే నిర్ణయం కార్మిక కుటుంబాలకు భరోసానిస్తుందని పేర్కొన్నారు.కార్మికుల సొంతింటి కల సాకారం,దిశగా,చర్యలు,సింగరేణి సంస్థకు సంబంధించిన భూముల విషయంలో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు స్వాగతించదగినవని ఎమ్మెల్యే తెలిపారు. సింగరేణికి సంబంధించిన 5,774 ఎకరాల భూములను రెవెన్యూ శాఖకు అప్పగించగా, అందులో సుమారు 4,500 ఎకరాలను గతంలో పేదలకు పంపిణీ చేసినట్లు సమావేశంలో వివరించారని పేర్కొన్నారు.మిగిలిన సుమారు 1,250 ఎకరాల్లో జీవో నంబర్ 76 ప్రకారం అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పట్టాలు అందించే ప్రక్రియను వేగవంతం చేయడం, నెల రోజుల్లో అర్హుల జాబితాను సిద్ధం చేసి తదుపరి చర్యలు చేపట్టడం పేదలకు ప్రయోజనం చేకూరుస్తుందని తెలిపారు.అలాగే సింగరేణి పరిధిలో వినియోగంలో లేని భూములను గుర్తించి, ఉద్యోగులు, కార్మికుల కోసం 'నెహ్రూ హౌసింగ్ కాలనీలు' ఏర్పాటు చేయడం ద్వారా పదవీ విరమణ సమయానికి ప్రతి కార్మికుడికి సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యాన్ని సాధించవచ్చని,పేర్కొన్నారు.శిథిలావస్థకు చేరిన పాత క్వార్టర్ల స్థానంలో కొత్త గృహాలను నిర్మించాలనే ఆలోచన కూడా కార్మికుల నివాస సమస్యల,పరిష్కారానికి,తోడ్పడుతుందని తెలిపారు.కార్మికులకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు,సింగరేణి ఏరియా ఆసుపత్రుల్లో నిపుణులు, సూపర్ స్పెషలిస్టు వైద్యులను నియమించడం, అత్యవసర,వైద్య,సేవలను,మెరుగుపరచడం, గుండె సంబంధిత చికిత్సలు, క్యాథ్ ల్యాబ్ వంటి ఆధునిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావాలనే నిర్ణయం కార్మికులకు ఎంతో ఉపయోగకరమని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సింగరేణి ప్రభావిత ప్రాంతాల్లోని గ్రామాల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, ఇతర వైద్య పరీక్షలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం వల్ల కార్మిక కుటుంబాలతోపాటు స్థానిక ప్రజలకు కూడా ప్రయోజనం కలుగుతుందని తెలిపారు.దసరా బోనస్‌తో కార్మిక కుటుంబాలకు ఆర్థిక భరోసా,సింగరేణి సంస్థ సాధించిన లాభాల్లో 34 శాతం వాటాను శాశ్వత ఉద్యోగులకు దసరా బోనస్‌గా చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించడం కార్మికుల శ్రమకు తగిన గుర్తింపునివ్వడమేనని ఎమ్మెల్యే అన్నారు. అర్హులైన ప్రతి శాశ్వత ఉద్యోగికి సగటున రూ.1,53,912 బోనస్ అందించనున్నట్లు ప్రకటించడం, కాంట్రాక్టు కార్మికులకు ఒక్కొక్కరికి రూ.5,500 చొప్పున బోనస్ ఇవ్వడం కార్మిక కుటుంబాలకు ఆర్థికంగా తోడ్పడుతుందని తెలిపారు.కార్మికుల భద్రత కోసం ప్రతి ఆరు నెలలకు ఒకసారి సేఫ్టీ కిట్లు అందించడం, ప్రమాద బీమా సదుపాయాలను పటిష్టం చేయడం, కాంట్రాక్టు కార్మికుల సంక్షేమానికి, ప్రాధాన్యతనివ్వడం వంటి చర్యలు కార్మికుల భద్రతకు మరింత భరోసా,కల్పిస్తాయని, పేర్కొన్నారు.సింగరేణి, ప్రాంతాల, సమగ్ర, అభివృద్ధికి,ప్రణాళికలు,సింగరేణి కాలనీల్లో తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, ఇతర మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, సంస్థ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లు, ఆసుపత్రులు, ఇతర ప్రభుత్వ భవనాలకు సోలార్ విద్యుత్ సదుపాయాలు కల్పించడం వంటి నిర్ణయాలు ప్రాంతీయ అభివృద్ధికి దోహదపడతాయని ఎమ్మెల్యే పాయం,వెంకటేశ్వర్లు, తెలిపారు. సింగరేణి అధికారులకు పనితీరు ఆధారిత ప్రోత్సాహక వేతనం కల్పించే అంశం కూడా సంస్థలో పని సామర్థ్యాన్ని పెంపొందించేందుకు తోడ్పడుతుందని పేర్కొన్నారు.ఉప ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు,సింగరేణి కార్మికుల ఆదాయపు పన్ను సమస్య నుంచి కారుణ్య నియామకాలు, ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణం, వైద్య సదుపాయాలు, బోనస్, ఉద్యోగ భద్రత వరకు అనేక అంశాలపై ప్రభుత్వం సానుకూల నిర్ణయాలు తీసుకోవడం కార్మిక సంక్షేమం పట్ల ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తోందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. కార్మికులు, ఉద్యోగులు, కాంట్రాక్టు,కార్మికుల,సమస్యలను పరిష్కరించడంతోపాటు సింగరేణి సంస్థను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్న ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క కి, సంబంధిత మంత్రులకు, అధికారులకు, సింగరేణి యాజమాన్యానికి ఆయన మరోసారి కృతజ్ఞతలు తెలిపారు.సింగరేణి కార్మికుల సంక్షేమం, వారి కుటుంబాల ఆర్థిక భద్రత, సింగరేణి ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆకాంక్షించారు.

## గ్రామపంచాయతీ నూతన

# కార్యాలయ నిర్మాణ పనులను పరిశీలించిన

**జిల్లా పంచాయతీ అధికారిని అనూష**

**మండల ఎంపీడీవో ముత్యాలరావు**





**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 13 ( తొలివార్త ):** అశ్వాపురం మండల పరిధిలోని వెంకటాపురం,గ్రామపంచాయతీలో ప్రస్తుత కార్యాలయాన్ని జిల్లా పంచాయతీ అధికారిని (డిపిఓ) అనూష మంగళవారం నాడు, సందర్శించారు. ఈ సందర్భంగా,స్థానిక సర్పంచ్ మడకం మూలమ్మ, డిపిఓ ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న వెంకటాపురం గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి, నిర్మాణ పనుల పురోగతిని పనితీరును పరిశీలించి సర్పంచ్, మూలమ్మ ను అడిగి తెలుసుకొని త్వరతగతిన కార్యాలయం పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని జిల్లా అధికారిని సూచించారు. గ్రామపంచాయతీ లో పారిశుధ్య పనులు గ్రామాలలో ప్రజలకు వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో నూతనంగా చేయూత పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారి ఇండ్ల వద్దనే దరఖాస్తు పత్రాలు పరిశీలించి, వారితో మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న చేయూత పింఛన్ అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులకు, పింఛన్లు అందేలా చర్యలు తీసుకోవాలని మండల ఎంపీడీవో ముత్యాలరావుకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల ఎంపీడీవో ముత్యాలరావు, వెంకటాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ మడకం మూలమ్మ పంచాయతీ సెక్రెటరీ ప్రతాప్ మరియు లబ్ధిదారులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# 36 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన

**ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 13 ( తొలివార్త ):** చర్ల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు 36 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి పథకం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కోతలపై బీఆర్ఎస్ ఆగ్రహం..

# సబ్‌స్టేషన్ ముట్టడి గుర్రంపోడు లో రాస్తారోకో..

**నల్లగొండ--దేవరకొండ ప్రధాన రహదారిపై కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభన**





**గుర్రంపోడు అక్టోబర్ 13 ( తొలివార్త ):** గుర్రంపోడు మండలంలో అప్రకటిత విద్యుత్ కోతలను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం భారీ నిరసన చేపట్టారు. ఎమ్మెల్సీ ఎం.సి. కోటిరెడ్డి పిలుపు మేరకు రాష్ట్ర నాయకుడు పి.జి.ఆర్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు భారీ ర్యాలీ నిర్వహించి విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ముట్టడించారు. అనంతరం నల్లగొండ--దేవరకొండ ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేపట్టడంతో ఇరువైపులా కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎం.సి. కోటిరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలు, వ్యవసాయ రంగానికి నిరంతర విద్యుత్ అందించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర నాయకుడు పి.జి.ఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల్లో విద్యుత్ కష్టాలు పెరిగాయని ఆరోపించారు. కడారి అంజయ్య యాదవ్ మాట్లాడుతూ విద్యుత్ కోతలతో పంటలకు నీరందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ, గుర్రంపోడు మండల బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ములకపాడు ఆసుపత్రిలో

# వైద్య పరికరాల అందజేసి ప్రారంభోత్సవం చేసిన

**ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 13 ( తొలివార్త ):** దుమ్ముగూడెం మండలంలోని ములకపాడు ప్రభుత్వ ఆసుపత్రి లో మంగళవారం భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ఐటీడీఏ పీఓ బి. రాహుల్ సహకారంతో రూ.53 వేల, విలువైన వైద్య పరికరాలను అందుబాటులో ఉన్నాయని ప్రభుత్వం అందించిన పరికరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్ కు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో వైద్య పరికరాలను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## నడికూడలో సీసీ కెమెరాల ప్రారంభం..

# దుర్గామాత మండపం వద్ద అన్నదానం

**గ్రామ భద్రతకు సీసీ కెమెరాలు ఎంతో కీలకం: ఎస్సై వెంకన్న**



**గుర్రంపోడు, అక్టోబర్ 13 ( తొలివార్త ):** నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం నడికూడ గ్రామంలో మంగళవారం గుర్రంపోడు ఎస్సై వెంకన్న, వికేఆర్ కన్స్ట్రక్షన్స్ ప్రొప్రైటర్ వెలగపూరి కరుణాకర్ రావు సీసీ కెమెరాలను ప్రారంభించారు. కరుణాకర్ రావు ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కెమెరాలతో గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు దోహదపడుతుందని వారు పేర్కొన్నారు. ఇందుకు సహకరించిన కరుణాకర్ రావుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం దేవి శరన్నవరాత్రుల సందర్భంగా శివాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గామాత మండపం వద్ద ప్రత్యేక పూజల్లో కరుణాకర్ రావు, శ్రీలత దంపతులు పాల్గొన్నారు. వారి సహకారంతో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఎస్సై వెంకన్నతో కలిసి కరుణాకర్ రావు ప్రారంభించారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కరుణాకర్ రావు, శ్రీలత దంపతులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని గ్రామస్తులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నడికూడ సర్పంచ్ దాసరి ముత్తమ్మ వెంకటయ్య, ఉపసర్పంచ్ టంగుటూరి సాయికుమార్, బొల్లారం సర్పంచ్ రాంబాబు రావు, మాజీ సర్పంచ్ హైపర్ ఆది జానయ్య, మాజీ ఉపసర్పంచ్ శంకరయ్య, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు ఖలీల్, యువకులు ఐత రాజు, భరత్, పున్నయ్య, మహేందర్, భవానీ స్వాములు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో వరికి ప్రత్యామ్నాయ పంటలు వేయాలి

**ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల**



**పాల్వంచ అక్టోబర్ 13 ( తొలివార్త ):** ఎల్ నినో ప్రభావంపై వీడియో కాన్ఫరెన్స్‌లో సూచనలు చేసిన డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జగన్నాధపురం రైతువేదికలో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ఎల్ నినో, ప్రభావం తీవ్రరూపం దాల్చుతున్న ప్రస్తుత తరుణంలో వరికి ప్రత్యామ్నాయ పంటలు, రెండు నెలల కంటే తక్కువ కాలంలో పండే పంటలను వేసుకోవాలని సంబంధిత శాఖ ప్రభుత్వఅధికారులు సూచిస్తున్నారని, రైతులు వ్యవసాయాధికారుల సూచనల మేరకు పంటలు వేసుకోవాలని ఉమ్మడి జిల్లా మాజీ డిసిఎంఎస్ చైర్మన్ పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఎల్ నినో ప్రభావాన్ని రైతులకు వివరించేందుకు,సోమవారం సచివాలయం వేదికగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ సంజయ్ జాజు,లతోపాటు వ్యవసాయ శాఖ అనుబంధంగా ఉన్న అన్ని శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీలతో వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులు తిలకించారు. పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాధపురం రైతువేదికలో పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో విద్యుత్ వాడకం ఎక్కువ అయిందని, విద్యుత్ తయారీ తక్కువగా ఉన్నందున రైతులు తక్కువ కాలంలో పండే పంటలనే వేసుకోవాలని అన్నారు. డిసెంబర్ నెల నుండి ఎల్ నినో దుష్ఫలితాలు ఎక్కువగా ఉండే ప్రమాద సూచనలను ప్రభుత్వం, అధికారులు చెబుతున్నారని, రైతులు అప్రమత్తంగా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కొత్వాల, అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖాధికారి పి. శంభోశంకర్, ఉద్యానవన శాఖ ఎ.ఇ.ఓ. వి. కోటేశ్వరరావు, విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్ పి. కోటేశ్వరరావు, వ్యవసాయ శాఖ ఎ.ఇ.ఓ.లు. సత్యం, విశాల, పవన్, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు





**చౌటుప్పల్, అక్టోబర్ 13 ( తొలివార్త ):** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం బంగారుగడ్డలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ సంబరాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రిలోని వార్డులను రంగురంగుల పూలతో అలంకరించి ఆయుధ పూజ నిర్వహించారు. నిత్యం తెలుపు రంగు దుస్తులు ధరించి రోగులకు వైద్య సేవలు అందించడంలో తీరికలేకుండా ఉండే వైద్యులు,నర్సింగ్ ఆఫీసర్లు,సిబ్బంది అందరూ బతుకమ్మ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పలు రకాల పూలను తెచ్చి అందంగా బతుకమ్మలుగా పేర్చి ఆసుపత్రి ఎదుట ప్రతిష్టించి,లయబద్ధంగా ఆడుతూ,గొంతెత్తి పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు. అనంతరం ఆసుపత్రి ఎదుట ఉన్న అమ్మవారికి పూజలు నిర్వహించి బోనం సమర్పించారు. ఈ వేడుకలకు పురపాలక చైర్ పర్సన్ మొగుదాల పావని,బత్తుల జయమ్మ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల సమన్వయ అధికారి (డి.సి.హెచ్.ఎస్) డాక్టర్ సూర్య శ్రీ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ సంబరాల్లో ఆర్ఎంఓ చంద్రశేఖర్,వైద్యాధికారులు డాక్టర్ వైష్ణవి డాక్టర్ విజయలక్ష్మి,డాక్టర్ వరలక్ష్మి ప్రియ,డాక్టర్ కావేరి,డాక్టర్ నజీమా,డాక్టర్ అనిల్ కుమార్,డాక్టర్ అవినాష్,సీనియర్ అసిస్టెంట్లు జయమ్మ,కవిత,నర్సింగ్ సూపరింటెండెంట్లు భాగ్యమ్మ,రజనీ లక్ష్మి,హెడ్ నర్సులు అనంత,వీరమ్మ,తదితరులు పాల్గొన్నారు. దసరా పండుగ సందర్భంగా పారిశుధ్య సిబ్బందికి నూతన వస్త్రాలను పురపాలక చైర్ పర్సన్ మోగుల పావని, ఇజనూ సూర్య శ్రీ రావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం బతుకమ్మ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

# లబ్ధిదారుల ఇండ్ల వద్దనే చేయూత పింఛన్ దరఖాస్తు పత్రాలు పరిశీలించిన

**జిల్లా పంచాయతీ అధికారిని అనూష మండల ఎంపీడీవో ముత్యాలరావు**



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 13 ( తొలివార్త ):** అశ్వాపురం మండలంలో విస్తృతంగా పర్యటించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పంచాయతీ అధికారిని (డిపిఓ) అనూష... రాష్ట్రంలో,ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న చేయూత పింఛన్ల పంపిణీలో అర్హులైన లబ్ధిదారులకు, పింఛన్ అందేలా పారదర్శకంగా పరిశీలన ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా పంచాయతీ అధికారిని, (డీపీవో)అనూష, అధికారులను ఆదేశించారు.?మండల పరిధిలోని సంద్రాల బోడు గ్రామ పంచాయతీలో కొనసాగుతున్న చేయూత పెన్షన్ దరఖాస్తుల పరిశీలన కార్యక్రమంలో జిల్లా డిపిఓ అనూష, చేయూత పింఛన్ ధ్రువపత్రాలను సంద్రాల బోడు గ్రామంలో లబ్ధిదారుల ఇండ్ల వద్దనే క్షుణంగా పరిశీలించినారు. ఆమెతో పాటు మండల ఎంపీడీవో ముత్యాలరావు పాల్గొని గ్రామంలోని లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి వారి ధ్రువీకరణ పత్రాలను, అర్హతలను క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ చేసి వితంతువులు, దివ్యాంగులతో సంబంధిత, లబ్ధిదారులతో, స్వయంగా,జిల్లా, అధికారిని, మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.? ఈ సందర్భంగా డీపీవో మాట్లాడుతూ...?అర్హులైన నిరుపేదలకు పింఛన్లు అందేలా చూడటమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.?క్షేత్రస్థాయి పరిశీలనలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా నిబంధనల ప్రకారం పత్రాల పరిశీలన పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులకు మరియు సిబ్బందికి సూచించారు.?ఎవరైనా అర్హులు సాంకేతిక లేదా ధ్రువపత్రాల సమస్యల వల్ల ఇబ్బంది పడకుండా సహాయం అందించాలని ఆదేశించారు.?ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ తెల్లం నాగమణి పంచాయతీ సెక్రటరీ రమేష్,ఉప సర్పంచ్ కొండ్రు విజయ కుమారి, సిబ్బంది తెల్లం వెంకటేష్ మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

**ప్రతి నెలా ఉద్యోగ మేళాలు నిర్వహించాలి**

**డాక్టర్ చిలకల శ్రీనివాస్ యాదవ్ డిమాండ్**



**చౌటుప్పల్, అక్టోబర్ 13 ( తొలివార్త ):** ఉమ్మడి ఖమ్మం,వరంగల్,నల్గొండ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ పరిధిలోని యువతకు ప్రభుత్వ,ప్రైవేటు రంగాల్లో విస్తృతమైన ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు స్వయం ఉపాధికి అవసరమైన రుణాలు, సబ్సిడీలు,నైపుణ్య శిక్షణ అందించాలని బీసీవై పార్టీ పీఏసీ సభ్యులు,భారత మానవ హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ చిలకల శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఓ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి,నోటిఫికేషన్లు,పరీక్షల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి. ఉమ్మడి జిల్లాల వారీగా నిరుద్యోగ పట్టభద్రుల గణాంకాలను వెల్లడించి,స్థానిక పరిశ్రమలు, ఐటీ, వ్యవసాయ ఆధారిత పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ ఇవ్వాలి. పరిశ్రమల స్థాపనకు మౌలిక వసతులు కల్పించి పెట్టుబడులు ఆకర్షించాలి,అదే సమయంలో ప్రైవేటు కంపెనీలు స్థానిక యువతకు ప్రాధాన్యత ఇచ్చేలా విధానం రూపొందించాలి. ప్రతి జిల్లా కేంద్రంలో అవసరమైతే నియోజకవర్గ స్థాయిలోనూ ప్రతి నెలా ఉద్యోగ మేళాలు నిర్వహించాలి. ప్రభుత్వ,ప్రైవేటు,స్టార్టప్ కంపెనీలను భాగస్వామ్యం చేయాలి.ఎంపికైన వారు ఉద్యోగాల్లో చేరారో లేదో ప్రభుత్వం పర్యవేక్షించాలి. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు ఉచిత కోచింగ్,స్టడీ మెటీరియల్,గ్రంథాలయాలు,డిజిటల్ లెర్నింగ్ సదుపాయాలు కల్పించాలి. ఎన్నికల హామీ అయిన నిరుద్యోగ భృతిపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలి. అన్ని పథకాలను ఒకే పోర్టల్ లో అందుబాటులో ఉంచాలి. మహిళలు,దివ్యాంగులు,గ్రామీణ యువత,బీసీ,ఎస్సి,ఎస్టీ,ఈ.డబ్ల్యూ.ఎస్ వర్గాలకు ప్రత్యేక అవకాశాలు కల్పించి వలసలను అరికట్టాలి.పట్టభద్రుల సమస్యలను శాసన మండలిలో బలంగా వినిపించేందుకు తాను కట్టుబడి ఉన్నానని ఆయన తెలిపారు.

# చౌటుప్పల్ లో అన్నపూర్ణా దేవి అవతారంలో దర్శనమిచ్చిన దుర్గమ్మ

**పద్మశ్రీ గజం గోవర్ధన్ దంపతుల సౌజన్యంతో పట్టు వస్త్రాల అలంకరణ**

**మార్కండేయ ఆలయంలో 37వ వార్షిక శరన్నవరాత్రి ఉత్సవాలు**



**చౌటుప్పల్, అక్టోబర్ 13 ( తొలివార్త ):** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ శివభక్త మార్కండేయ స్వామి దేవస్థానం ఆవరణలో 37వ వార్షిక శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం ఉదయం 10:00 గంటలకు సౌజన్యమూర్తులు,సహకార దీప్తులు పద్మశ్రీ డా.గజం గోవర్ధన్-సుజాత దంపతుల సౌజన్యంతో అమ్మవారిని శ్రీ అన్నపూర్ణా దేవి అవతారంలో చేనేత పట్టు వస్త్రములతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవ కమిటీ అధ్యక్షులు గోలి శ్రీనివాస్ మరియు బత్తుల యశ్వంత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో దేవస్థానం అధ్యక్షులు బడుగు జయప్రకాశ్,ఉపాధ్యక్షులు నోముల రఘునాథ్,కార్యవర్గ సభ్యులు కర్నాటి జనార్ధన్,ధర్మకర్తల మండలి సభ్యులు బడుగు లక్ష్మయ్య,వనం ధనుంజయ,గుర్రం పాండురంగ,మారుద్వతి దేవాలయ అధ్యక్షులు గుర్రం నర్సింహ,గౌరవ సలహాదారులు గోశిక భాస్కర్,దీక్షాపరులు గోశిక పురుషోత్తం,దుర్గా మాతృమండలి సభ్యులు బడుగు సావిత్రి,నోముల శ్రీలత,వనం వెంకటమ్మ,తదితర యువతీ యువకులు,అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చౌటుప్పల్ ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి అఖిలపక్ష సమావేశం

మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ అధ్యక్షతన సమావేశం

తాత్కాలిక యూ టర్న్ ఏర్పాటు,ఫోటో ఫెనాల్టీ లపై నిషేధం



**చౌటుప్పల్, అక్టోబర్ 13 ( తొలివార్త ):** చౌటుప్పల్ పట్టణంలోని హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి(65)పై ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కారణంగా నెలకొన్న ట్రాఫిక్ సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ అధ్యక్షతన అఖిలపక్ష నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎన్.హెచ్.ఏ.ఐ రోడ్ కాంట్రాక్టర్ మరియు ట్రాఫిక్ పోలీసులతో చర్చించి,పట్టణంలో ప్రజల సౌకర్యార్థం తాత్కాలికంగా యూ టర్న్ ల ఏర్పాటు మరియు ఫోటో పెనాల్టీ లపై తాత్కాలిక నిషేధాన్ని త్వరితగతిన అమలు చేయాలని నిర్ణయించారు.ఈ విషయమై ట్రాఫిక్ ఏసీపీ ప్రభాకర్ రెడ్డితో చైర్ పర్సన్ మాట్లాడారు.అనంతరం చైర్ పర్సన్ అఖిలపక్ష నాయకులు,అధికారులతో కలిసి జాతీయ రహదారిపై ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనులు జరుగుతున్న ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు,ట్రాఫిక్ పోలీసులు,మున్సిపల్ అధికారులు,వివిధ పార్టీలకు చెందిన అఖిలపక్ష నాయకులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## తాగునీటి పైప్ లైన్ పనులకు శంకుస్థాపన చేసిన మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, అక్టోబర్ 13 ( తొలివార్త ):ప్రతి నిధి.** జగద్గిరి నగర్ లో తాగునీటి కోసం నూతనంగా చేపట్టిన పైపులైన్ పనులకు మంగళవారం డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను కార్పొరేటర్ గా ఎన్నికైన నాటినుండి జగద్గిరిగుట్ట డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి పరచడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా తాగునీరు, సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తో పాటు పలు మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. వర్షపాతం తక్కువగా ఉండటం వలన రానున్న కాలంలో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసం తాను శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బొగ్గుల సురేష్, తోక యాదగిరి, మనోజ్, మాయ కోటి ప్రభాకర్, బ్రహ్మయ్య, బి . ప్రభాకర్, కుమారస్వామి, సంతోష్, సత్తిరెడ్డి, విజయ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వీరారెడ్డి నరేందర్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, అక్టోబర్ 13 ( తొలివార్త ): ప్రతి నిధి.** కుత్బుల్లాపూర్ గార్డెన్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వేణుగోపాల్ మరియు కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఈరోజు దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వీరారెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని ఆశీస్సులు పొందారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరారెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, దుర్గామాత దీవెనలతో ప్రజలందరూ సుఖశాంతులతో, అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

## రోడ మేస్త్రి నగర్‌లో గోనిది డైరీ మిల్క్ స్టోర్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, అక్టోబర్ 13 ( తొలివార్త ):ప్రతి నిధి.** హైదరాబాద్: కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ ఈరోజు రోడ్డు మేస్త్రి నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన గోనిది డైరీ మిల్క్ స్టోర్‌ను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా స్టోర్ యజమానులకు శుభాకాంక్షలు తెలియజేసిన శ్రీ కూన శ్రీశైలం గౌడ్ , ప్రజలకు నాణ్యమైన పాలు, పాల ఉత్పత్తులను అందిస్తూ వినియోగదారుల ఆదరాభిమానాలు పొందాలని, వ్యాపారంలో అభివృద్ధి సాధించి ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్టోర్ నిర్వాహకులు సతీష్, కొండప్ప, డివిజన్ అధ్యక్షుడు గుమస్తా మధుసూదన్, రఘు రెడ్డి, ఆసిఫ్, ఉదయ్, రాజేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ఆదేశాలు.



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, అక్టోబర్ 13 ( తొలివార్త ):ప్రతి నిధి.** ఈరోజు 130 - సుభాష్ నగర్ డివిజన్ "వాసు లేఔట్" కాలనీలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉన్నాయని, పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేదని, మౌలిక వసతులను మెరుగు పరిచాలని కాలనీ వాసులు ఎమ్మెల్యే ని కోరారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ. సుభాష్ నగర్ వాసు లే ఔట్ లో గతంలో ఎన్నో రకాల మౌలిక వసతులను కాలనీ అభివృద్ధికి అనుగుణంగా అభివృద్ధి పరిచామని, నూతనంగా ఏర్పాటైన కొన్ని గల్లీలల్లో త్రాగునీటి సరఫరా, సీసీ రోడ్లు వంటి మౌలిక వసతులను పూర్తిస్థాయిలో అభివృద్ధి పరుస్తామన్నారు. కాలనీలో ప్రజలకు ప్రమాద భరితంగా ఉన్న విద్యుత్ తీగలను వెంటనే మార్చాలని, అదేవిధంగా దోమల బెడదను నివారించేందుకు క్రమం తప్పకుండా ఫాగింగ్ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉప కమీషనర్ లావణ్య, వివిధ విభాగాల అధికారులు, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు బలరాం రెడ్డి, ఇస్మాయిల్, గుబ్బాల లక్ష్మీ నారాయణ, కోల శ్రీకాంత్, సరస్వతి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు పద్మలతా రెడ్డి, కాలనీ వాసులు భాస్కర్ రెడ్డి, హరీష్, రమణయ్య, రాంబాబు, శ్రీనివాస్, యోగేష్, ఆది నారాయణ, భాస్కర్ రావు, వెంకటేష్, వందన, స్వాతి, నిత్య, లక్ష్మీ, వసంత తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అక్టోబర్ 13 ( తొలివార్త ):ప్రతి నిధి** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 290వ డివిజన్, సుభాష్ నగర్‌కు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బాచుపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, నియోజకవర్గ అభివృద్ధికి పార్టీ చేస్తున్న కృషికి ఆకర్షితులై పార్టీలో చేరినట్లు ఈ సందర్భంగా తెలిపారు.పార్టీలో చేరిన వారిలో ఎం.డి. నదీమ్, ఎం.డి. తమ్జీత్, ఎం.డి. రఫీక్, ఎం.డి. మునాఫ్, ఎం.డి. సమద్, ఎం.డి. షఫీ, ఎం.డి. ఉసాన్, ఎం.డి. ఇర్ఫాన్, ఎం.డి. ఆవేజ్, ఎం.డి. అజాస్ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో 290వ డివిజన్ అధ్యక్షులు ద్వారంపూడి నాగిరెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మైనారిటీ చైర్మన్ అబ్దుల్ గఫ్ఫార్, వైస్ చైర్మన్ ఖైమ్ పాషా, సాయిబాబా నగర్ డివిజన్ మైనారిటీ అధ్యక్షులు ఎం.డి. యాసీమ్, ఎం.డి. జబ్బర్, షేక్ ఇర్ఫాన్, రవి, రాజు, ఎం.డి. కైఫ్ తదితర సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ 5వ వార్డులో తడి,పొడి చెత్త బుట్టల పంపిణీ

పరిశుభ్ర చౌటుప్పల్ లక్ష్యంగా ప్రతి ఇంటికి డస్ట్ బిన్ ల పంపిణీ

కౌన్సిలర్ శేఖర్ గౌడ్



**చౌటుప్పల్, అక్టోబర్ 13 ( తొలివార్త ):** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి తంగడపల్లిలోని 5వ వార్డులో వార్డ్ కౌన్సిలర్,బిఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొయ్యడ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం తడి చెత్త,పొడి చెత్త బుట్టల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ పట్టణాన్ని పరిశు భ్రంగా ఉంచాలనే లక్ష్యంతో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి రెండు చెత్త బుట్టలను అందజేస్తున్నారు.ఇందులో భాగంగా 5వ వార్డులో ఇంటింటికి తిరిగి బుట్టలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ వార్డు ఇన్చార్జి భాషా,శానిటరీ డిపార్ట్ మెంట్ అధికారి హనుమాన్ ప్రసాద్,వార్డు ప్రకృతి వనం ఇన్చార్జి రేణు కుమార్ మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ కొయ్యడ శేఖర్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రజలందరూ చెత్తను వేరు చేసి తడి చెత్త,పొడి చెత్తను వేరువేరుగా మున్సిపల్ సిబ్బందికి అందించాలని,చౌటుప్పల్ ను స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని కోరారు.

## తెలంగాణ వీరనారి చిట్యాల ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

రజక వృత్తిదారుల సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నారపు వెంకటేశ్వర్లు.



**ఖమ్మం అక్టోబర్ 13 ( తొలివార్త ):** మెదక్ జిల్లా కేంద్రంలో భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం వీర తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న దేశ్ముక్కులను భూస్వాములను తెలంగాణ ప్రాంతం నుండి తరిమి కొట్టి పది లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేయడంలో కీలకపాత్ర పోషించినటువంటి చిట్యాల ఐలమ్మ విగ్రహాన్ని మెదక్లో కొంతమంది రౌడీలు గుండాలు కూల్చివేయడం జరిగింది. ఇది తెలంగాణ రాష్ట్రానికి అవమానకరమని అలాంటి పోరాట యోధురాలు విగ్రహాన్ని కొల్చటాన్ని ఖమ్మం జిల్లా రజక వృత్తిదారుల సంఘం ఖమ్మం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వ స్పందించి ఈ గంటలకు కారుకులైన బాధ్యులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నారపు వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి చర్యలు పునరావతం కాకుండా చూడాలని అన్నారు. ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేయడం అంటే తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసినట్టేనని ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. లేనిపక్షంలో రాష్ట్ర మొత్తం కూడా అన్ని రంగాల ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు ఉధృతం చేస్తామని అన్నారు.

## డీఎస్పీగా ధరావత్ సబిత నాయక్ కు అభినందనలు తెలిపిన భూక్య సంతోష్



**తుర్కపల్లి అక్టోబర్ 13 ( తొలివార్త ):** తుర్కపల్లి మండలం రామోజీ నాయక్ తండాకు చెందిన ధరావత్ సబిత నాయక్ కు తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ వన్ లో డీఎస్పీగా నియామక పత్రం అందుకోవడం పట్ల తెలంగాణ గిరిజన సర్పంచ్ల ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్య సంతోష్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి ధరావత్ సతీష్ నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డి.ఎస్.పి సబిత తల్లిదండ్రులు నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తులని ఏడుగురు అక్క చెల్లెలు అందులో సబితా చదువుపై చిన్నప్పటినుండే ఆసక్తిగా ఉండేవారని, చిన్న వయసులోనే పెళ్లి చేసుకుని అత్తా మామ భర్త యొక్క కుటుంబ సహకారంతో చదువుకునే ఆయుధంగా మలుచుకొని ఈరోజు ఈ సాయికి రావడం అనేది మారుమూల తండాల్లో విద్యార్థులకు, యువతకు నేటి తరానికి ఒక ఆదర్శప్రాయంగా నిలిచారని అన్నారు. ఆడపిల్ల పుడితే దండుగా అన్న నేడు అదే ఆడపిల్ల కుటుంబానికి భరోసాగా సమాజానికి ఒక నిదర్శనంగా నిలిచారని అన్నారు. పేదరికంలో పుట్టడం తప్పు కాదు పేదరికంలో మరణించడం తప్పు కాబట్టి నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తులు, విద్యను నమ్ముకొని ఒక లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష సాధన దిశగా నిత్యం సాధన చేస్తే తప్పకుండా భవిష్యత్తులో ప్రతి బిడ్డ యొక్క భవిష్యత్తు అత్యంత స్థానంలో ఉంటుందని అన్నారు.

## బీజేపీ నేత ఏనుముల మహేష్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా

బిమల్లాపూర్‌లో వేడుకలు.. పాల్గొన్న బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు



**నాచారం, అక్టోబర్ 13 ( తొలివార్త ):** ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ సీనియర్ నాయకుడు ఏనుముల మహేష్ కుమార్ జన్మదిన వేడుకలను మల్లాపూర్‌లోని శ్రీ లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్‌లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహేష్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకలకు బీజేపీ ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాడూరి శ్రీనివాస్, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు మేకల శిల్పారెడ్డి, మీసాల చంద్రయ్య, మర్రి మోహన్ రెడ్డి, వై. సత్యనారాయణ, ధర్మారెడ్డి, ప్రవేశ్ సింగ్, మార్నేని ఫణీంద్ర, బేకరి రవీందర్ రెడ్డి, కాటేపల్లి రవీందర్ రెడ్డి, గోనే శ్రీకాంత్ ముదిరాజ్, శైలేష్ రెడ్డి, గడ్డం సాయికిరణ్, దేవరకొండ ప్రసాద్, రాగిరి మోహన్ రెడ్డి, గోనే అంజయ్య, బోడాసు మాధవి తదితరులు హాజరయ్యారు. అలాగే విజయ్, శ్రీకాంత్ రెడ్డి, యాదగిరి చారి, దొడ్డి యాదగిరి, అల్లాడి కృష్ణ యాదవ్, కోతి యాదగిరి, విజయ్ కుమార్, పోకల నిర్మల, కొమ్మగుళ్ల నవీన్, అనిత రెడ్డి, ప్రకాష్, సుదుగు మహేంద్ర రెడ్డి, మంజుల సీతారామ రెడ్డి, ఏనుముల రాకేష్, రాకేష్ మహేంద్రతో పాటు వందలాది మంది బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## బీరప్ప గుడి దగ్గర బతుకమ్మ గట్టుకి విద్యుత్ సౌకర్యం.

వీధి దీపాలను ఏర్పాటు చేసిన సర్పంచ్ గడల కళావతి.



**కొనిజర్ల అక్టోబర్ 13 ( తొలివార్త ):** తనికెళ్ళ గ్రామంలోని చెరువు కట్టపై గల బీరప్ప గుడి దగ్గర గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బతుకమ్మ గట్టుని ఏర్పాటు చేసి నూతనంగా విద్యుత్ సౌకర్యాలు కూడా ఏర్పాటు చేశారు. సందర్భంగా మంగళవారం కొత్తగా వేసిన విద్యుత్ స్తంభాలకు వీధిదీపాలు ఏర్పాటు చేసి సర్పంచ్ గడల కళావతి స్విచ్ ఆన్ చేశారు. విద్యుత్ శాఖ వైరా డిజి రమేష్ ఏఈ భరత్ ఇది శాఖ పరంగా చాలా త్వరత్వరన విద్యుత్ సౌకర్యం కల్పించినందుకు ఇతర విద్యుత్ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ పండగ శ్రేల పండుగని పూల పండగని పకృతితో మానవాళి కొన్న సంబంధాన్ని ఇంకా బలపరిచే పండగని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రజలు ప్రభావం వల్ల రాబోయే కాలంలో సాగునీటితో పాటు తాగునీటి కొరత తీవ్రంగా ఉండబోతుందని హెచ్చరిస్తూ ప్రజలు నీటిని జాగ్రత్తగా వాడుకోవాలని అలాగే వర్షపు నీటిని కూడా ఇంకుడు గుంతల ద్వారా భూగర్భ జలాలను పెంపొందించుకోవాలని సూచించారు. ముఖ్యంగా భవిష్యత్ తరాల జీవితాలు సంతోషంగా కొనసాగాలంటే మొక్కలను బాగా పెంచాలని తద్వారా కాలుష్యాన్ని నివారించడమే కాకుండా ప్రకృతి సమతుల్యత ఏర్పడుతుందని అన్నారు. అవస్థలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేస్తూ కులాలు మతాలకు అతీతంగా ఒక కుటుంబం వలె ఆత్మీయతతో అనురాగంతో కలిసిమెలిసి జీవనం సాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కొనిజర్ల మండల కార్యదర్శి గడల భాస్కరరావు ఉపసర్పంచ్ చల్లా నరసింహారావు గ్రామపంచాయతీ కార్యదర్శి రవికుమార్ బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ఉత్పత్తి మల్లికార్జున్ బిజెపి మండల కార్యదర్శి కబిడ మురళీకృష్ణ వార్డు సభ్యులు తుప్పర్తి రవికుమార్ బాస వెంకటేశ్వర్లు కాంగ్రెస్ నాయకులు గాజుల ప్రసాదరావు సిపిఐ నాయకులు బాస నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కూలీ మృతి

పల్లెర్ల స్టేజీ వద్ద బర్రెను ఢీకొన్న ద్విచక్రవాహనం వెనుక కూర్చున్న వ్యక్తికి తీవ్ర గాయాలు

**వలిగొండ, అక్టోబర్ 13 ( తొలివార్త ):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. మరో వ్యక్తికి గాయాలయ్యాయి. వలిగొండ--తొర్రూరు హైవేపై పల్లెర్ల స్టేజీ వద్ద మంగళవారం ఉదయం ఈ ప్రమాదం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ధరావత్ చందర్ (42) కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం ఉదయం సుమారు 10 గంటల సమయంలో తన సోదరుడు చందుతో కలిసి స్పెండర్ ప్లస్ మోటార్ సైకిల్‌పై కూలీ పనుల నిమిత్తం జంగారెడ్డిపల్లి గ్రామానికి బయలుదేరాడు. ఈ క్రమంలో పల్లెర్ల స్టేజీ వద్ద బైక్ నడుపుతున్న చందు అతివేగంగా, అజాగ్రత్తగా వాహనాన్ని నడుపుతూ రోడ్డుపై వెళ్తున్న బర్రెను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో బైక్ వెనుక కూర్చున్న చందర్ అదుపుతప్పి కిందపడటంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. బైక్ నడుపుతున్న చందుకు కూడా గాయాలు కావడంతో వలిగొండలోని రేణుకాదేవి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

**కేసు నమోదు.. దర్యాప్తు**

ప్రమాదంలో మృతి చెందిన చందర్ భార్య ధరావత్ యాకమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వలిగొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రోడ్డు ప్రమాదంతో కుటుంబంలో విషాదం నెలకొంది.

## చౌటుప్పల్ లో స్వచ్ఛతా హి సేవా-2026 కార్యక్రమం

స్థానిక కౌన్సిలర్ బత్తుల జయమ్మ-దాస్ గౌడ్ ఆధ్వర్యంలో చెత్త బుట్టలు, చెట్ల పంపిణీ కార్యక్రమం

తడి,పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలని మహిళలకు అవగాహన






**చౌటుప్పల్, అక్టోబర్ 13 ( తొలివార్త ):** స్వచ్ఛతా హి సేవా-2026 కార్యక్రమంలో భాగంగా చౌటుప్పల్ మున్సిపాలిటీ16 వ వార్డులో స్థానిక కౌన్సిలర్ బత్తుల జయమ్మ-దాసు ఆధ్వర్యంలో మంగళవారం వార్డులోని మహిళలకు తడి చెత్త,పొడి చెత్త బుట్టల మరియు చెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నీలం,ఆకుపచ్చ రంగు బుట్టలను మహిళలకు అందజేసి,తడి చెత్తను ఆకుపచ్చ బుట్టలో,పొడి చెత్తను నీలం బుట్టలో వేసి వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని అధికారులు సూచించారు. పరిసరాల పరిశుభ్రత,ప్లాస్టిక్ నిషేధం,ప్రజల భాగస్వామ్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బత్తుల దాసు,బండారు నరసింహ,మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు,మహిళా సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళల ఐక్యతకు ప్రకృతితో అనుబంధానికి ప్రత్యేక బతుకమ్మ

మహిళా రిజర్వేషన్ బిల్లు వెంటనే అమలు చేయాలి.

ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత.



**వైరా అక్టోబర్ 13 ( తొలివార్త ):** బతుకమ్మ పండగ మహిళల ఐక్యతకు ప్రకృతితో మనిషికి ఉన్న విడదీయలేని బంధానికి ప్రతీక అని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత అన్నారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని రాజశేఖర్ నగర్ లీలా సుందరయ్య నగర్ లోని జరిగిన బతుకమ్మ వేడుకల్లో ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత నాయకులు అమరనేని సుజాత మాడపాటి సుజాత గుత్తికొండ శ్రీదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకృతిలో సహజంగా లభించే రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి కుల మతాలకు అతీతంగా మహిళలందరూ ఐక్యంగా జరుపుకునే ఈ పండగ తెలంగాణ సంస్కృతికి ప్రత్యేక గుర్తింపు అని పేర్కొన్నారు. బతుకమ్మ పండుగ మహిళల్లో సోదర భావాన్ని ఐక్యతను పెంపొందిస్తుందని తెలిపారు. బతుకమ్మ పండుగను జరుపుకోవడంతో పాటు మహిళల హక్కులు గౌరవం స్వేచ్ఛ సమానత్వం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. మహిళలకు చట్టసభలలో సముచిత ప్రాధాన్యం కల్పించాలని మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు రాజకీయ రంగంలో సమాన అవకాశాలు కల్పించినప్పుడే సమాజంలో వారి భాగస్వామ్యం మరింత పెరుగుతుందని అన్నారు. నేటికీ మహిళలు లైంగిక వేధింపులు వివక్షత హింస వంటి అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు విద్యా ఉపాధి రాజకీయాలు సామాజిక రంగాలలో స్వేచ్ఛగా ముందుకు సాగేందుకు సురక్షితమైన వాతావరణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. మహిళలపై జరిగే వేధింపులను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు బాధితులకు న్యాయం జరిగేల చూడాలని కోరారు. మహిళల పద్ధతి హక్కులు సమానత్వం అనేవి కేవలం నినాదాలుకే పరిమితం కాకుండా ఆచరణలో అమలు కావాలని అన్నారు. మహిళలపై వివక్షతకు వ్యతిరేకంగా వారి హక్కుల సాధన కోసం మహిళలంతా ఐక్యంగా ఉద్యమించాలని బతుకమ్మ పండుగ స్ఫూర్తితో మహిళల మధ్య ఐక్యతను మరింతగా బలోపేతం చేస్తూ సమానత్వం గౌరవం భద్రత కలిగిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విలాసాగరం మౌనిక పసుపులేటి రాజ్యలక్ష్మి విలాసాగరం బేబీ పసుపులేటి దుర్గ చేకూరి వాని పరుచూరి కుమారి అక్కిశెట్టి ప్రియాంక తాండ్ర కృష్ణవేణి కళావతి శ్రీ నామ నవమి నాగమణి చేకూరి యశోద శిల్పా విజయ దివ్య కావ్యా పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం డి.ఎస్.పి అరుణ్ కుమార్,ను,మర్యాదపూర్వకంగా కలిసిన

నూతన హెడ్ కానిస్టేబుల్ కోర్స వెంకటేశ్వర్లు



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 13 ( తొలివార్త ):** భద్రాచలం పట్టణ పోలీస్ స్టేషన్‌కు నూతనంగా నియమితులైన హెడ్ కానిస్టేబుల్ కొరస వెంకటేశ్వర్లు, అశ్వాపురం మండలంలోని పోలీస్ స్టేషన్లో గత కొద్ది సంవత్సరాలు, కొరస వెంకటేశ్వర్లు కానిస్టేబుల్ గా విధులు నిర్వహించారు. మండలంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతి భద్రతల పరిరక్షణ పై, విశిష్ట సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆయనకు కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి లభించడం తో, భద్రాచలం పట్టణ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా, బాధ్యతలు సోమవారం నాడు స్వీకరించారు. ఈ సందర్భంగా, డి.ఎస్.పి, కార్యాలయంలో భద్రాచలం డి.ఎస్.పి అరుణ్ కుమార్, ను, మర్యాదపూర్వకంగా కలిసి డీఎస్పీ,కి, పూల,మొక్కను, అందజేసినారు. అనంతరం, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ కొరస వెంకటేశ్వర్లు కి, డి.ఎస్.పి అరుణ్ కుమార్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. శాంతి భద్రతలపై,అల్లరి మూకలపై కఠినంగా వ్యవహరించాలని పట్టణంలోని, ప్రజల కు, సేవలు అందించాలని, గంజాయి డ్రగ్స్ అటువంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని డి.ఎస్.పి అరుణ్ కుమార్ సూచించారు. అనంతరం పట్టణ నూతన సీఐ సట్ల రాజును మర్యాదపూర్వకంగా కలిసిన నూతనంగా హెడ్ కానిస్టేబుల్, పదోన్నతి పొందిన కోర్స వెంకటేశ్వర్లు, ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు.

# నేడు చౌటుప్పల్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు**

**అందరూ ఆహ్వానితులే..!**

**మున్సిపల్ చైర్పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్**




**చౌటుప్పల్, అక్టోబర్ 13 ( తొలివార్త ):** తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను పురస్కరించుకొని చౌటుప్పల్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను బుధవారం ఘనంగా నిర్వహిస్తున్నారు.

**స్థలం**

**చిన్న కొండూర్ రోడ్డులోని గాంధీ పార్క్ వద్ద,నేటి**

సాయంత్రం 5:00 గంటలకు బతుకమ్మ సంబరాలు ప్రారంభమవుతున్నాయి. ఈ వేడుకలకు మున్సిపాలిటీ పరిధిలోని మహిళలు,ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు నమోదు కార్యక్రమం



**వైరా అక్టోబర్ 13 ( తొలివార్త ):** వైరా బిఆర్ఎస్ పార్టీ ఆఫీసులో వితృతంగా నల్లగొండ వరంగల్ ఖమ్మం గ్లాడియేట్ నియోజవర్గానికి సంబంధించిన ఎమ్మెల్సీ ఓటు నమోదు కార్యక్రమం కొనసాగుతుంది. మంగళవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాణాల వెంకటేశ్వరరావు సిపిఐఎం పార్టీ నాయకులు గుడిమెట్ల మోహన్ రావు పలువురి పట్టబద్రులకు సంబంధించిన ఎమ్మెల్సీ ఓటును నమోదు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఓటు వేశాము కదా ఇప్పుడు మరలా ఓటు ఉంటుంది అనే ఆశబ్ద చేయవద్దని ప్రతిసారి గ్రాడ్యుయేషన్ ఎన్నికకు ముందు ఓటు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని తెలిపారు. నవంబర్ 20 23 కంటే ముందు డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరు తప్పకుండా మరల ఓటు నమోదు చేయించుకోవాలని సూచించారు. బిఆర్ఎస్ పార్టీ వైరా మండల ఆఫీసులో ప్రతిరోజు ఉదయం 10 గంటలనుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉచిత ఓటు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. డిగ్రీ మేము లేదా పొజిషన్ సర్టిఫికెట్ ఆధార్ కార్డు ఓటర్ గుర్తింపు కార్డు ఫోటో తీసుకొని వచ్చి ఓటు నమోదు చేయించుకోవాలని కోరారు. ఓటు నమోదుకు నవంబర్ 6న చివరి తేదీ అని అరిషద్ద చేయవద్దని వెంటనే ఓటు నమోదు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

# లక్కారం 8వ వార్డులో చెత్త బుట్టలు,మొక్కల పంపిణీ

**స్వచ్ఛ లక్కారం మనందరి బాధ్యత**

**వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి**





**చౌటుప్పల్, అక్టోబర్ 13 ( తొలివార్త ):** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం 8వ వార్డులో ఇంటింటికి తడి చెత్త,పొడి చెత్త బుట్టలు మరియు మొక్కల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వార్డు ప్రజలకు తడి,పొడి చెత్త బుట్టలు మరియు మొక్కలు బుట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రతి ఒక్కరూ తడి చెత్త,పొడి చెత్తను వేరువేరుగా చేసిచెత్త బండిలో వేయాలని,ఇంటిని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుతూ స్వచ్ఛ లక్కారం మనందరి బాధ్యతఅని తెలిపారు.స్థానిక కౌన్సిలర్ బద్రి గాలయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు కానుగు బాలరాజ్,నందగిరి భీమయ్య,బద్రి బాలరాజ్,మున్సిపాలిటీ అధికారులు రేణు కుమార్,హనుమాన్ ప్రసాద్,రవి,కానుగు పాండు,మహిళా సంఘాల మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాలలో అన్నదానం మిన్న

**చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ పావని రమేష్ గౌడ్**

**భవాని యూత్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం**



**చౌటుప్పల్ అక్టోబర్ 13 ( తొలివార్త ):** అన్ని దానాలలో అన్నదానం మహా శ్రేష్టమని చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. పట్టణ కేంద్రంలోని భవాని యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా భవాని యూత్ సభ్యులు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. భవాని యూత్ అసోసియేషన్ వారు చేస్తున్న కార్యక్రమాలు ఎంతో సంతోషాన్ని కలిగిస్తున్నాయని ప్రముఖ వైద్యురాలు డా. శ్వేత ప్రియాంక,మూల సుధీర్ లు అన్నారు. ఈ కార్యక్రమంలో 19వ వార్డు కౌన్సిలర్ పిల్లలమర్రి మధుసూదన్,భవాని యూత్ వ్యవస్థాపక అధ్యక్షుడు వరగంటి రాజేందర్ గౌడ్,గౌరవ అధ్యక్షుడు గోపగోని లక్ష్మణ్ గౌడ్,అధ్యక్షుడు వరగంటి మహేందర్ గౌడ్,మారుపాక శ్రీశైలం గౌడ్,మునుకుంట్ల చంద్రశేఖర్,వరగంటి అమరేందర్ గౌడ్,కాసాని సాయి కుమార్ గౌడ్,అవిరేణి ప్రభాస్ రాజ్,దండేపల్లి శివ, బొబ్బిళ్ళ ఉత్తేజ్,వరగంటి వరుణ్ కుమార్ గౌడ్,దండేపల్లి శంకర్,మారుపాక మహేష్ గౌడ్,వినయ్,ఉడుగు గౌతమ్ గౌడ్,ఏర్కాలి అభిరామ్ గౌడ్,బిజిలి బబ్లు,మారుపాక రామ్ చరణ్ గౌడ్,వినీత్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడపరాదు. ఎస్సై శివకృష్ణ

**డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్న దృశ్యం**



**తుర్కపల్లి, అక్టోబర్ 13 ( తొలివార్త ):** మద్యం సేవించి వాహనాలు నడప రాదని ఎస్ఐ శివకృష్ణ అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని ప్రధాన రహదారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఒకరిపై, హెల్మెట్, సరియైన పత్రాలు లేని ఎనిమిది మంది వాహనదారులపై కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని దీనివల్ల వాహనదారులతో పాటు ఇతర ప్రయాణికుల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లుతుందని అన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండా పాటించాలని అన్నారు మద్యం సేవించి వాహనం నడిపే వారిపై పోలీస్ శాఖ తరపున కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు తమ కుటుంబాల భద్రతతో పాటు రహదారిపై ప్రయాణించే ఇతరుల ప్రాణాలను కూడా దృష్టిలో ఉంచుకొని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు రోడ్డు సమాధాలను నివారించేందుకు పోలీస్ శాఖ నిరంతరం తనిఖీలు నిర్వహిస్తుందని ,నిబంధనలు ఉల్లంఘించే వారిని ఉపేక్షించబోమని అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

# బీఆర్ఎస్ పార్టీ నాయకులు కుప్పిగంతుల డ్రామాలు నాటకాలు ఆపండి

**ఎమ్మెల్యే పాయం చేస్తున్న అభివృద్ధిని చూడండి**

**మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు**

**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 13 ( తొలివార్త ):** పినపాక నియోజకవర్గంలో తెలంగాణ ఎస్టి సంక్షేమ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రజా శ్రేయస్సు కొరకు నిరంతరం కృషి చేస్తూ నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయిస్తుంటే, ఆ పనుల క్రెడిట్‌ను తమ ఖాతాలో వేసుకునేందుకు బీఆర్ఎస్ నాయకులు రాజకీయ డ్రామాలకు తెరలేపుతున్నారని అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు తీవ్రంగా విమర్శించారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారాధ్యంలో రాష్ట్ర మంత్రుల ప్రత్యేక చొరవ తో, కోట్ల రూపాయల తో నిధులు తీసుకొస్తున్నారని,రోడ్లు, వంతెనల నిర్మాణాల కోసం హెచ్ ఏ ఎం నిధుల కింద రూ.186 కోట్లు మంజూరయ్యాయని రమేష్ బాబు తెలిపారు. అదేవిధంగా పినపాక పట్టినగర్ నుంచి రాజుపేట వరకు ఆర్అండ్‌బీ రోడ్డు బీటీ రెన్యూవల్ పనుల కోసం రూ.76 కోట్లు మంజూరై టెండర్ ప్రక్రియలో ఉన్నాయని వెల్లడించారు. అభివృద్ధి పనులు ముందుకు సాగుతుంటే, ఇప్పుడు రోడ్లపై ఆందోళనలు చేస్తూ రేపు జరిగే పనులను తమ పోరాట ఫలితంగా చెప్పుకోవాలనే ప్రయత్నంలో భాగమే,తప్ప , కేవలం రాజకీయ లబ్ధి పొందడానికే బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని రమేష్ బాబు ఘాటైన వ్యాఖ్యలు చేశారు. మీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు, గత ప్రభుత్వంలో ఉండి ఉద్ధరించింది ఏమీ లేదని మారెళ్ళపాడు ప్రాజెక్ట్ ప్రారంభానికి కొబ్బరికాయలు కొట్టి,చేతులు,దులుపుకున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు విమర్శించారు. మా నాయకుడు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అభివృద్ధి ధ్యేయంగా



పనిచేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి మంత్రులతో మాట్లాడి పట్టుదలతో నిధులు తీసుకువచ్చి మారెళ్ళ పాడు ప్రాజెక్టు పూర్తి చేసి గోదావరి జలాలను తుమ్మల చెరువు,లో నింపిన,అపర భగీరథుడు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, విజన్ ఉన్న మా నాయకుడికి ఆ ఘనత దక్కింది అని ఓరుగంటి రమేష్ బాబు కొనియాడారు. ప్రాజెక్ట్ కట్టిన విషయంలో ఎమ్మెల్యే పాయం కృషి ఉన్నది, కానీ మీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు హైజాక్ చేయటానికి మీరు ఎన్నెన్ని డ్రామాలు ఆడారో ఎన్ని కుప్పిగంతులు వేస్తున్నారో ప్రజలకు తెలుసన్నారు. గత ప్రభుత్వ హయాంలో మీ నాయకుల ఇసుక దందాల వల్లే రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని విమర్శించారు. మీరు అధికారంలో ఉండగా నిర్మించిన రోడ్లు కేవలం రెండేళ్లలోనే దెబ్బతిన్నాయంటే, అది మీ పాలనలో చేపట్టిన లోపం పనుల లో నాణ్యత లేకపోవడం వలన రోడ్లు సర్వనాశనం అయ్యాయని రమేష్ బాబు, పేర్కొన్నారు. రోడ్ల దుస్థితికి గత పాలకుల పనితీరు, ఇసుక అక్రమ రవాణా కారణమనే ఆరోపణలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ప్రజల కోసం నిజంగా పనిచేసే నాయకులకు ప్రచారం అవసరం లేదని, అభివృద్ధి పనులే వారి పనితీరుకు నిదర్శనమని పేర్కొన్నారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి విషయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తుచేసుకోవాలని బీఆర్ఎస్ నాయకులకు సూచించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూడటం సరికాదన్నారు. ప్రజలు అమాయకులు కాదని, ఎవరు అభివృద్ధికి కృషి చేస్తున్నారు, ఎవరు రాజకీయ స్వార్థం కోసం ప్రయత్నిస్తున్నారో గమనిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నాయకుల రాజకీయ కుయుక్తులను కాంగ్రెస్ శ్రేణులు ఐక్యంగా తిప్పికొట్టాలంటూ, అభివృద్ధి పనులకు సంబంధించిన నిధుల మంజూరు, టెండర్ ప్రక్రియ, ప్రభుత్వ చర్యల వివరాలను ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు ఓరుగంటి రమేష్ బాబు పిలుపునిచ్చారు.రాజకీయ డ్రామాలు ఎన్ని చేసినా అభివృద్ధిని అడ్డుకోలేరు.. ప్రజలను తప్పుదోవ పట్టించలేరు.. తెలంగాణ ఎస్టి సంక్షేమ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, పినపాక నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యం,గా.. ప్రజా సంక్షేమమే ధ్యేయం.. అని ముందుకు దూసుకు వెళ్తున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు స్పష్టం చేశారు.

# చౌటుప్పల్ లో జాతీయ రహదారి 65 బ్రిడ్జి నిర్మాణంతో ఇబ్బందులు

**పరిష్కారానికి అఖిలపక్ష సమావేశం**

**ప్రజలకు,వాహనదారులకు,వ్యాపారస్తులకుం**

**ఇబ్బంది కలగకుండా బ్రిడ్జి నిర్మించాలి**

**చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్**





**సమావేశంలో**

**చౌటుప్పల్, అక్టోబర్ 13 ( తొలివార్త ):** చౌటుప్పల్ పట్టణంలో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి-65 ఫై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనుల కారణంగా దసరా పండుగ దృష్ట్యా ప్రజలు,వ్యాపారస్తులు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యలు,రాకపోకల ఇబ్బందుల పరిష్కారానికై మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో బుధవారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ ఎస్ఐ లు సైదిరెడ్డి,ఆంజనేయులు,జాతీయ రహదారి నిర్మాణ సంస్థ ప్రతినిధులు,కౌన్సిలర్లు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు మరియు వ్యాపారస్తులు పాల్గొని ప్రజల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు.

**సమావేశంలో తీసుకున్న ప్రధాన నిర్ణయాలు:**

1. చిన్న కొండూరు రోడ్డు నుంచి తంగడపల్లి రోడ్డుకు రాకపోకల మార్గాన్ని పునరుద్ధరించడం.
2. వలిగొండ రోడ్డు వద్ద యూటర్న్ (యూ-టర్న్ ) సదుపాయాన్ని పునరుద్ధరించి ప్రజల రవాణాకు సౌకర్యం కల్పించడం.

ఈ రెండు మార్గాల ద్వారా ప్రజలకు,వ్యాపారస్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయించారు. అనంతరం చైర్ పర్సన్, కౌన్సిలర్లు,అఖిలపక్ష నాయకులు,జాతీయ రహదారి నిర్మాణ సంస్థ ప్రతినిధులతో (వి.ఆర్ .జోషి జీఎం,ఆర్. కె.పి.పి.ఎల్)కలిసి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా చిన్న కొండూరు,వలిగొండ రోడ్ల వద్ద ప్రజల రాకపోకలకు వీలుగా తగిన ఏర్పాట్లు చేయాలని నిర్మాణ సంస్థ ప్రతినిధులకు సూచించారు. ఈ కౌన్సిలర్లు పాక చిరంజీవి యాదవ్,బద్రి గాలయ్య,కో-ఆప్షన్ సభ్యులు పస్తం గంగారాములు,మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి చింతల సాయిలు,నాయకులు బత్తుల దాసు,దేప రాజు,బత్తుల శ్రీశైలం,కామిశెట్టి భాస్కర్,ఊదరి యాదయ్య,పగిళ్ల మోహన్ రెడ్డి(సిపిఐ),అన్నమోని గోవిందు,గుజ్జల సురేందర్ రెడ్డి(బీజేపీ),కంచర్ల గోవర్ధన్ రెడ్డి,కాసుల వెంకటేశం,శ్యామ్ ప్రసాద్,చెరుకు శివకుమార్,ఉష్కాగుల శీను,ప్రవీణ్(జనసేన),కిరాణా అసోసియేషన్ అధ్యక్షుడు కామిశెట్టి వెంకటేష్,కామిశెట్టి చంద్రశేఖర్,అలిసేరు వీరాస్వామి,పోలోజు మాధవచారి,తదితరులు పాల్గొన్నారు.

# వైరా మార్కెట్లో వెంటనే పెసలు కొనుగోలు చేయాలి

**జాతీయ రహదారిపై బైఠాయించిన రైతులు ఆందోళన.**

**రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం.**

**సిపిఐ ఎం జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్.**



**వైరా అక్టోబర్ 13 ( తొలివార్త ):** వైరా వ్యవసాయ మార్కెట్లో అక్టోబర్ ఐదున తారీఖున మార్ఫెడ్ ద్వారా పెసలు కొనుగోలు చేయడానికి స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినప్పటికీ నేటి వరకు పెసలు కొనుగోలు గురించి అధికారులు పట్టించుకోలేకపోవటంతో మంగళవారం రైతులు మార్కెట్ యార్డ్ ముందు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కార్యదర్శి కొంగర సుధాకర్ మాట్లాడుతూ పెసర రైతుల పట్ల ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కొనుగోలు చేయడానికి వచ్చిన మార్ఫెడ్ అధికారులు కొనుగోలు కేంద్రం వద్ద ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ పైన ప్రధానమంత్రి ఫోటో లేదని పెసలు క్వాలిటీ తక్కువ ఉన్నాయని పలు రకాల ఆంక్షలు పెట్టి అభ్యంతరాలు తెలుపుతున్నారని విమర్శించారు. రైతులకు సంబంధం లేని విషయాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల్లోని వ్యత్యాసాలతో అధికారులు వ్యవహరిస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేయటం సరి అయిన పద్ధతి కాదని తక్షణమే రైతుల వద్ద పెసలు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. నిరంతరం రైతులు మార్కెట్లో కాపలా ఉండాల్సి వస్తుందని రాత్రిపూట దోమలు ఎక్కువగా ఉన్నాయని మార్కెట్లో లైట్లు సీసీ కెమెరాలు లేవని దొంగలు భయంతో ఆందోళనకరంగా మార్కెట్ నడుస్తుందని తక్షణమే అధికారులు స్పందించి మార్కెట్లో ఉన్న పెసలు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక తహసిల్దార్ సురేష్ బాబు ఎస్ఐ పుప్పాల రామారావు ఆందోళన చేస్తున్న రైతుల వద్దకు చేరుకొని పెసలు కొనుగోలు కేంద్రానికి అధికారులు వస్తున్నారని వెంటనే పెసలు కొనుగోలు ప్రారంభిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు రాస్తారోకో విరమించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం పట్టణ అధ్యక్షుడు మల్లంపాటి రామారావు నాయకులు హరి వెంకటేశ్వరరావు దామా వెంకటేశ్వరరావు రైతులు పఠాన్ సైదా ఖాన్ మల్లెల వెంకటేశ్వరరావు దురిశెట్టి కృష్ణ వందలాది మంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నీటి సమస్యల పరిష్కారం, కొత్త పైప్‌లైన్ ఏర్పాటు అంశాలపై చర్చించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ అక్టోబర్ 13 ( తొలివార్త ):** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో నెలకొన్న నీటి సమస్యల పరిష్కారం, ప్రజలకు మెరుగైన తాగునీటి సరఫరా అందించడంతో పాటు కొత్త పైప్‌లైన్‌ల ఏర్పాటు అంశాలపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జలమండలి ఈడీ పంకజ గారు, జీఎం సంతోష్ గారిని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు కలిసి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఎదురవుతున్న నీటి సరఫరా సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నీటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, అవసరమైన ప్రాంతాల్లో కొత్త పైప్‌లైన్‌ల ఏర్పాటు కోసం తగిన చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. ప్రజలకు నిరంతరాయంగా, సక్రమంగా తాగునీరు అందించేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. నియోజకవర్గ ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

## ఈనెల 14న ఉచితంగా

# కంటి వైద్య పరీక్షలు వైద్య శిబిరం ఏర్పాటు

**చైర్మన్ నల్లగట్ల సత్య ప్రకాష్**



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 13 ( తొలివార్త ):** అశ్వాపురం లయన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం స్టార్స్, వైరా లయన్ కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ది 14- 10- 2026 బుధవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు,మండల కేంద్రంలోని కాలవ బజారులో గల సాయిబాబా ఆలయంలో నిర్వహించబడును కావున మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి, చేస్తున్నారు. వివిధ రకాల కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు అన్ని రకాల కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్ళజోళ్ళు అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్లు చేయించబడును కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేయవలసిందిగా లయన్స్ ఇంటర్నేషనల్ జోన్ చైర్మన్ సత్య ప్రకాష్ నల్లగట్ల తెలియజేశారు.

# క్షయ రహిత సమాజ నిర్మాణమే భారత్ ముక్త్ లక్ష్యం..



**నూతనకల్, అక్టోబర్ 13 ( తొలివార్త ):** క్షయ రహిత సమాజ నిర్మాణమే భారత్ ముక్త్ లక్ష్యమని సిహెచ్ఓ చరణ్ నాయక్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బక్క హేమ్లు తండా గ్రామపంచాయతీలో ఆయుష్మాన్ ఆరోగ్య శివిర్ కార్యక్రమంలో భాగంగా చాతి ఎక్స్ రే శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షయ వ్యాధిని త్వరగా గుర్తించి చికిత్స ప్రారంభించడం వలన 2030 నాటికి దేశం మొత్తాన్ని క్షయ వ్యాధి రహితంగా మార్చడమే ఆయుష్మాన్ ఆరోగ్య శిబిరం లక్ష్యమని తెలిపారు. రెండు మూడు వారాలకు మించి దగ్గు, బరువు కోల్పోవడం, తెమడలో రక్త జీరలు,రాత్రి వేళల్లో జ్వరం ఉన్నట్లయితే టీబీ గా అనుమానించి వెంటనే పరీక్ష చేయించుకోవాల్సిందిగా కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా టిబి పరీక్షలు నిర్వహించి మందులు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ ఎక్సే శిబిరంలో 90 మందికి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ గుగులోత్ కృష్ణా నాయక్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి మనీషా, సీతారాంరెడ్డి, టిబి కోఆర్డినేటర్ ప్రసాద్, మాధవరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సత్యవతి, శాంత, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ లో పోక్సో కేసు నమోదు నిందితుడు రాయల కోటయ్యకు రిమాండ్

**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 13 ( తొలివార్త ):** అశ్వాపురం మండల కేంద్రంలో బుడుగు బజారుకు చెందిన రాయల కోటయ్య, కొద్దిరోజుల క్రితం జరిగిన మైనర్ బాలికకు సంబంధించిన ఘటనపై, అశ్వాపురం పోలీస్ స్టేషన్ లో పోక్సో చట్టం కింద కేసు నమోదు నమోదు కాగా, పోలీసుల వివరాల ప్రకారం, ఈ ఘటనకు సంబంధించి అక్టోబర్ 3న క్రైమ్ నంబర్ 150/2026తో కేసు నమోదైంది. భారతీయ న్యాయ సంహిత బి ఎన్, ఎస్, 2023, లోని పలు సెక్షన్లతో పాటు పోక్సో చట్టం, 2012లోని సెక్షన్ కింద కేసు నమోదు చేసినట్లు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ఈ కేసులో రాయల కోటయ్యను నిందితుడిగా పేర్కొనగా, ఆయనను పోలీసులు అదుపులోకి తీసుకుని మణుగూరు న్యాయస్థానంలో హాజరుపరిచిన అనంతరం భద్రాచలం సబ్ జైలుకు తరలించినట్లు అశ్వాపురం ఎస్సై బి శాంతి, విలేకరులకు తెలిపారు.

తొలివార్త



## అమ్రపాలి గ్రూప్ మనీలాండరింగ్ కేసు.. రూ. 54.71 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసిన ఈడీ




సంచలనాత్మక అమ్రపాలి గ్రూప్ మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తును మరింత వేగవంతం చేసింది. ఇందులో భాగంగా ఈడీ లక్నో జోనల్ కార్యాలయం సుమారు రూ. 54.71 కోట్ల విలువైన భారీ స్థిరాస్తులను మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద తాజాగా జప్తు చేసింది. న్యూఢిల్లీలోని అత్యంత ప్రతిష్టాత్మక ప్రాంతమైన మహారాణి బాగ్‌లో ఉన్న 3 (న్యూ) నంబరు గల ఈ ఆస్తిని 'సుర్భి అడ్వర్టైజింగ్ ప్రైవేట్ లిమిటెడ్' పేరు మీద నమోదు చేసినట్లు దర్యాప్తులో తేలింది. కొనుగోలుదారులను మోసగించిన ఈ కేసులో ఉత్తరప్రదేశ్ పోలీసులు, ఢిల్లీ పోలీసులు అలాగే ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్ నమోదు చేసిన మొత్తం 18 ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ ఈ విస్తృత దర్యాప్తు చేపట్టింది. అమ్రపాలి గ్రూప్, దాని డైరెక్టర్లు మరియు ప్రమోటర్లు తాము చేపట్టే రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులను కేవలం 36 నెలల్లోపే పూర్తి చేసి ఫ్లాట్లు అందజేస్తామని, అంతేకాకుండా పెట్టుబడిపై ఆకర్షణీయమైన రాబడి ఇస్తామని అమాయక ప్రజలను నమ్మించారు. అయితే ఇచ్చిన మాట ప్రకారం కాలపరిమితిలోగా ఏ ఒక్క ప్రాజెక్ట్‌ను పూర్తి చేయకపోగా, వేలాది మంది కొనుగోలుదారులు తమ కష్టార్జితాన్ని కోల్పోయి ఇళ్లూ రాక, డబ్బులూ రాక రోడ్డున పడ్డారు. ఈ కుంభకోణానికి సంబంధించి నిర్వహించిన ఫోరెన్సిక్ ఆడిట్‌లో ఏకంగా రూ. 5,000 కోట్లకు పైగా నిధులు దారి మళ్లినట్లు విస్మయకరమైన నిజాలు వెలుగులోకి వచ్చాయి. గృహ కొనుగోలుదారుల నుంచి రియల్ ఎస్టేట్ నిర్మాణం కోసం సేకరించిన వేల కోట్ల రూపాయలను ఇతర వ్యాపారాలకు తరలించినట్లు ఈడీ గుర్తించింది. ఈ నిధుల మళ్లింపునకు అనేక షెల్ కంపెనీలను, గ్రూప్ సంస్థలను అడ్డుపెట్టుకున్నారు. వృత్తిపరమైన ఫీజుల ముసుగులో విపరీతంగా నిధులను బదిలీ చేసినట్లు దర్యాప్తు అధికారులు తేల్చారు. అమ్రపాలి గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ అనిల్ కుమార్ శర్మ కుటుంబ సభ్యుల ప్రమేయంతో ఈ నిధులు సుర్భి అడ్వర్టైజింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌కు రుణాలు మరియు ఇతర రూపాల్లో చేరినట్లు ఈడీ పేర్కొంది.దుబాయ్‌లో క్రెడిట్ కార్డుతో ఇల్లు బుక్ చేసుకుంటున్నారా.. అయితే ఈ ఆర్బీఐ హెచ్చరిక గురించి తప్పక తెలుసుకోండి.. ఈ అక్రమ మార్గాల ద్వారా సమకూర్చుకున్న ఈ ఆస్తులన్నింటినీ చట్టవిరుద్ధంగా సంపాదించిన 'నేర ఆదాయం' గా గుర్తించిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ప్రస్తుత జప్తు ప్రక్రియను పూర్తి చేసింది. దేశవ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగంలో కలకలం సృష్టించిన ఈ భారీ మోసానికి సంబంధించి తదుపరి చట్టపరమైన చర్యలను వేగవంతం చేసిన ఈడీ, ప్రమోటర్ల అక్రమాస్తుల గుర్తింపుపై దృష్టి సారించింది. బాధితులైన గృహ కొనుగోలుదారులకు న్యాయం చేసే దిశగా ఈ దర్యాప్తు కీలక పరిణామంగా నిలవనుంది.

## దీపావళికి ముందే ఐపీఓల జాతర.. రూ.50 వేల కోట్లు టార్గెట్.. ఈ టాప్ కంపెనీలపై లుక్కేసుకోండి




దేశీయ ఈక్విటీ మార్కెట్లలో అస్థిరత కొనసాగుతున్నప్పటికీ, ప్రైమరీ మార్కెట్ మాత్రం రికార్డు స్థాయి నిధుల సమీకరణతో రికార్డులు సృష్టిస్తోంది. జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో ఏకంగా 70 మెయిన్‌బోర్డ్ ఐపీఓలు పెట్టుబడిదారుల నుండి రూ. 90,500 కోట్లకు పైగా సమీకరించగా, అదే జోరు అక్టోబర్ 2026లోనూ కొనసాగుతోంది. రాబోయే దీపావళి పండుగ నాటికి దాదాపు డజనుకు పైగా అగ్రగామి కంపెనీలు తమ ఐపీఓల ద్వారా ప్రాథమిక మార్కెట్ నుండి రూ. 50,000 కోట్ల భారీ నిధులను సమీకరించేందుకు సిద్ధమవుతున్నాయి. గ్లోబల్ భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ, గత కొన్ని వారాలుగా కొత్తగా లిస్ట్ అయిన కంపెనీలు ఇన్వెస్టర్లకు అద్భుతమైన రాబడులను అందించడమే ఈ ఉత్సాహానికి ప్రధాన కారణం. ఈ భారీ ఐపీఓల పండుగలో టెలికామ్ రంగానికి చెందిన 'జియో ప్లాట్‌ఫామ్స్' ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ఈ మెగా ఇష్యూ ద్వారా కంపెనీ రూ. 31,000 నుండి రూ. 32,000 కోట్ల నిధులను సమీకరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయగా, ఈ ఐపీఓ అక్టోబర్ 21 బుధవారం నాడు సబ్‌స్క్రిప్షన్ కోసం ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయి. అదేవిధంగా అవదా ఎలక్ట్రో (కార్ల్స్‌బర్గ్ ఇండియా రూ. 6,500 కోట్ల ఇష్యూతో అక్టోబర్ నాటికి మార్కెట్ లోకి రానుంది) ఈ నెల ద్వితీయార్థంలో రూ. 7,600 కోట్ల ఐపీఓతో ముందుకు రానుంది. మూలధన మార్కెట్ల నియంత్రణ సంస్థ 'సెబీ' నుండి ఇప్పటికే తుది అనుమతులు లభించడంతో పండుగ సీజన్ ముందే ఈ ఇష్యూలు సబ్‌స్క్రిప్షన్‌కు రానున్నాయి. వచ్చే వారం పండుగ వాతావరణాన్ని మరింత పెంచుతూ మరికొన్ని ప్రముఖ ఐపీఓలు తమ ధరల శ్రేణిని ప్రకటించనున్నాయి. వీటిలో హెచ్‌డి ఫైర్ సిస్టమ్స్ (అక్టోబర్ 13) మరియు ఫ్యూజన్ సిస్టమ్స్ (అక్టోబర్ 14) వరుసగా ప్రారంభమై ఉమ్మడిగా రూ. 1,414 కోట్లు సేకరించనున్నాయి. వీటితో పాటు సహజానంద్ మెడికల్ టెక్నాలజీస్ మరియు జెట్‌వర్క్ మ్యానుఫ్యాక్చరింగ్ బిజినెస్‌లు సంయుక్తంగా రూ. 5,500 కోట్లు, బోన్‌ఫిగ్లియోలి ట్రాన్స్‌మిషన్స్ రూ. 2,500 కోట్లు, పారస్ హెల్త్‌కేర్ రూ. 1,800 కోట్లు, టొరెంట్ గ్యాస్ రూ. 4,000 కోట్లు, గుజరాత్ విక్టరీ ఫోర్జింగ్స్ రూ. 250 కోట్లు మరియు ఎన్‌డిఆర్ ఇన్విట్ ట్రస్ట్ రూ. 750 కోట్లను దారితీయనున్నాయి. టోన్బో ఇమేజింగ్ (1.81 కోట్ల ఈక్విటీ షేర్ల , ఎస్ఎఫ్‌సి ఎన్విరాన్‌మెంటల్ మరియు బాంబే కోటెడ్ స్టీల్స్ కూడా ఈ జాబితాలో ఉన్నాయి. 980% రిటర్న్ ఆశ చూపి రూ.1.3 కోట్లు మోసం.. బెంగళూరు ఉద్యోగిని నిలువునా ముంచిన కేటుగాళ్లు.. అసలు స్కామ్ ఇదే ఈ అనూహ్య జోరుపై జెరోధా సీఈఓ నితిన్ కామత్ స్పందిస్తూ, ప్రస్తుతం మార్కెట్‌లో ఐపీఓలు మాత్రమే నిజమైన పండుగ వాతావరణాన్ని నింపుతున్నాయని, దాదాపు 67.2 శాతం మెయిన్‌బోర్డ్ ఐపీఓలు ఇష్యూ ధర కంటే పైనే ట్రేడ్ అవుతున్నాయని విశ్లేషించారు. 2026-27 ఆర్థిక సంవత్సరం ప్రథమార్ధంలో (హ1 27) 78 కంపెనీలు రూ. 94,200 కోట్లను సమీకరించడం ప్రాథమిక మార్కెట్ బలాన్ని చాటుతోంది. బలమైన కార్పొరేట్ బ్యాలెన్స్ షీట్లు, స్థిరమైన దేశీయ డిమాండ్ మరియు మెరుగైన నగదు ప్రవాహాల మద్దతుతో రాబోయే 12 నుండి 24 నెలల్లో నాణ్యమైన స్మాల్‌క్యాప్, బీఎఫ్ఎస్ఐ, ఐటీ మరియు టెలికాలంలో విపరీతమైన పెట్టుబడి అవకాశాలు లభిస్తాయని మోనార్క్ ఏఐఎఫ్ అభిప్రాయపడింది. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి.

## అమెరికా నిర్ణయం ఐటీ కంపెనీలపై ప్రభావం చూపకపోవచ్చు.. నాస్కామ్..!




శాశ్వత కార్మిక ధృవీకరణ కార్యక్రమం కింద కొత్త దరఖాస్తులు దాఖలు చేయకుండా పలు ప్రధాన టెక్నాలజీ కంపెనీలను అమెరికా ప్రభుత్వం తాత్కాలికంగా నిలిపివేసిన సంగతి తెలిసిందే. దీనిపై నాస్కామ్ స్పందించింది. వలసలు, నైపుణ్యం గల ప్రతిభావంతుల బదిలీ అనేవి రెండు వేర్వేరు అంశాలని, వాటిని ఒకే కోణంలో చూడకూడదని నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీస్ కంపెనీస్ పేర్కొంది. అమెరికా కార్మిక శాఖ తీసుకున్న ఈ నిర్ణయం ఒక నిర్దిష్ట వలస మార్గాన్ని ప్రభావితం చేసినప్పటికీ, భారతీయ టెక్నాలజీ కంపెనీలు గత కొన్నేళ్లుగా హెచ్-1బి వీసాలపై తమ ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గించుకున్నాయని, స్థానిక నియామకాలను విస్తరించాయని, అమెరికాలో బలమైన దేశీయ కార్మిక శక్తిని నిర్మించుకున్నాయని నాస్కామ్ ఒక అధికారిక ప్రకటనలో తెలిపింది.అమెరికాలో పనిచేస్తున్న భారతీయ టెక్నాలజీ కంపెనీలతో సహా కొన్ని ఐటీ కంపెనీలను, శాశ్వత కార్మిక ధృవీకరణ కార్యక్రమం కింద కొత్త దరఖాస్తులు దాఖలు చేయకుండా తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అమెరికా కార్మిక శాఖ ఈ రోజు ప్రకటించింది. ఈ నిర్ణయం ఒక నిర్దిష్ట వలస మార్గాన్ని ప్రభావితం చేస్తున్నప్పటికీ, వలసలు, నైపుణ్యం గల ప్రతిభావంతుల బదిలీ అనేవి రెండు వేర్వేరు అంశాలని, వాటిని ఒకే కోణంలో చూడకూడదని నాస్కామ్ చెబుతూనే ఉంది. అమెరికాలో స్వల్పకాలిక నైపుణ్యాల కొరతను తీర్చడంలో హెచ్-1బి వీసా కార్యక్రమం చారిత్రాత్మకంగా కీలక పాత్ర పోషించిందని గుర్తు చేసింది. అదరగొట్టిన టీసీఎస్ ఫలితాలు.. ఒక్కో షేరుకు రూ.12 డివిడెండ్..! భవిష్యత్తులో కూడా స్వల్పకాలిక ప్రతిభ కొరతను తీర్చడానికి దీనిని ఉపయోగించడం కొనసాగుతుందని పేర్కొంది. అయితే గత కొన్నేళ్లుగా భారతీయ టెక్నాలజీ కంపెనీలు హెచ్-1బి వీసాలపై తమ ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గించుకున్నాయి. అదే సమయంలో అమెరికాలో స్థానిక నియామకాలను స్థిరంగా విస్తరిస్తూ, బలమైన దేశీయ శ్రామిక శక్తిని నిర్మించుకుంటున్నాయని విశ్లేషించింది. అమెరికాలోని చాలా ఫార్చ్యూన్ 500 కంపెనీలతో భారతీయ టెక్నాలజీ కంపెనీలు కలిసి పనిచేస్తున్నాయని, ఇది మరిన్ని స్థానిక ఉద్యోగాలను సృష్టిస్తూనే, ఆవిష్కరణలు చేయడానికి, అభివృద్ధి చెందడానికి వీలు కల్పిస్తోందని నాస్కామ్ తెలిపింది. ప్రక్రియ ద్వారా హెచ్-1బి వీసాల నుండి శాశ్వత నివాసానికి మారే ఉద్యోగుల సంఖ్య చాలా పరిమితంగా ఉందని పేర్కొంది. భారతీయ టెక్నాలజీ కంపెనీలు 80కి పైగా దేశాలలో పనిచేస్తున్నాయని, స్థానిక చట్టాలు, నియంత్రణ అవసరాలను పాటించడంలో తమ నిబద్ధతను నిలకడగా ప్రదర్శించాయని కూడా పేర్కొంది. అమెరికా కార్మిక శాఖ కార్యదర్శి కీత్ సోండర్లింగ్ శాశ్వత కార్మిక ధృవీకరణ కార్యక్రమం నుంచి కాగ్నిజెంట్, ఇన్ఫోసిస్, టాటా, విప్రో, హెచ్‌సిఎల్, క్యాప్‌జెమిని వంటి ప్రపంచంలోని కొన్ని అతిపెద్ద ఐటీ అవుట్‌సోర్సింగ్ సంస్థలను అమెరికా ప్రభుత్వం సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. అమెరికా నిర్ణయం అక్కడున్న భారతీయులకు షాక్ అని చెప్పొచ్చు. అక్కడ ఉద్యోగం వెతుక్కుంటున్న భారతీయులకు భారతీయ కంపెనీ ఉద్యోగం దొరక్కపోవచ్చు. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.వా

## ఆర్‌బీఐ కీలక నిర్ణయం- నాలుగేళ్ల తర్వాత రెపో రేటు పెంపు




ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాల ప్రకటన- రెపో రేటుపై 25 బేసిస్ పాయింట్లు పెంచిన ఆర్‌బీఐ 5.50 శాతానికి చేరుకున్న రెపోరేటు- దాదాపు నాలుగేళ్ల తర్వాత రెపోరేటు పెంచిన ఆర్‌బీఐ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కీలక వడ్డీరేట్లను సవరించింది. రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు (0.25శాతం) పెంచింది. దీంతో రెపో రేటు 5.50శాతానికి చేరింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా బుధవారం వెల్లడించారు. 2023 ఫిబ్రవరి తర్వాత వడ్డీరేట్లను ఆర్‌బీఐ పెంచడం ఇదే తొలిసారి. ఆర్‌బీఐ తాజా వడ్డీ రేట్ల పెంపు నిర్ణయంతో గృహ, వాహన రుణాలు మరింత ప్రియం కానున్నాయి.

### పటిష్ఠంగా దేశ ఆర్థిక వ్యవస్థ : ఆర్‌బీఐ గవర్నర్ మల్హోత్రా

దేశ ఆర్థిక వ్యవస్థ అత్యంత పటిష్టంగా ఉందని, ఆర్థిక కార్యకలాపాలు స్థిరంగా, విస్తృతంగా కొనసాగుతున్నాయని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. ఆర్ బీఐ పాలసీ వైఖరిని న్యూట్రల్ నుంచి క్యాలిబ్రేటెడ్ టైటనింగ్ వైపు మారుస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా సమీప భవిష్యత్తులో వడ్డీ రేట్ల తగ్గింపు ఉండే ప్రసక్తే లేదని, మున్ముందు వడ్డీ రేట్ల పెంపు లేదా స్థిరంగా ఉంచడం మాత్రమే ఉంటుందని తేల్చి చెప్పారు. భారత ఆర్థిక వ్యవస్థ నిలకడగానే ఉన్నప్పటికీ, ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక అనిశ్చితి, సరఫరా గొలుసులో అంతరాయాలు వంటివి భవిష్యత్తులో దేశీయ ఆర్థిక కార్యకలాపాలపై కొంతమేర ప్రభావం చూపే అవకాశం ఉందని అంచనా వేశారు."ప్రపంచంలో అనిశ్చితి పరిస్థితులు ఉన్నప్పటికీ దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2026-27)లో దేశ జీడీపీ వృద్ధి రేటు 40 బేసిస్ పాయింట్లు పెరిగి 7.1 శాతానికి చేరొచ్చు. ప్రపంచంలోని భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, అంతర్జాతీయంగా పెరిగిన వస్తువుల ధరలు, ప్రపంచ వాణిజ్యంలో ఘర్షణలు, కఠినతరమవుతున్న ప్రపంచ ఆర్థిక పరిస్థితులు దేశ వృద్ధి అంచనాలపై కొంత మేర ప్రతికూల ప్రభావం చూపొచ్చు. ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటే ఈ ఏడాది జీడీపీ వృద్ధి 7.1 శాతంగా ఉండొచ్చు. రెండో త్రైమాసికంలో 7.2 శాతం, మూడో త్రైమాసికంలో 6.9 శాతం, నాలుగో త్రైమాసికంలో 6.8 శాతం వృద్ధి ఉంటుందని అంచనా. "సంజయ్ మల్హోత్రా, ఆర్‌బీఐ గవర్నర్

### 'నికర ఎగుమతుల వాటా కూడా సానుకూలంగానే ఉంది'

బలమైన పెట్టుబడుల మద్దతుతో మొదటి త్రైమాసికంలో దేశ జీడీపీ వృద్ధి 7.8 శాతంగా నమోదైందని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు. నికర ఎగుమతుల వాటా కూడా సానుకూలంగానే ఉందన్నారు. గత త్రైమాసికంతో పోలిస్తే వృద్ధి రేటు కొంత మందగించినప్పటికీ, రెండో త్రైమాసికానికి సంబంధించిన హై ఫ్రీక్వెన్సీ సూచికలు ఆర్థిక కార్యకలాపాలు ఊపందుకుంటున్నాయని సూచిస్తున్నాయని తెలిపారు. బలహీనమైన నైరుతి రుతుపవనాలు, బలమైన ఎల్ నినో పరిస్థితులు రాబోయే రబీ సీజన్‌ను ప్రభావితం చేస్తాయని అభిప్రాయపడ్డారు. దీంతో గ్రామీణ ఆర్థిక రంగం ప్రభావితం అయ్యే ఛాన్స్ ఉందని అంచనా వేశారు.

## మళ్లీ పరుగుల వరదేనా భారత బౌలర్లకు మరో అగ్నిపరీక్ష!



భారత్, వెస్టిండీస్ మధ్య మరో హైస్కోరింగ్ మ్యాచ్‌కు రంగం సిద్ధమైంది. ఇప్పటికే రెండో టీ20లో పరుగుల వరద పారగా.. ఇప్పుడు మూడో టీ20లోనూ బ్యాటర్లదే ఆధిపత్యం కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇండోర్‌లోని హోల్కర్ స్టేడియం చిన్న బౌండరీలు, బ్యాటింగ్‌కు అనుకూలించే పిచ్ ఉండటంతో బౌలర్లకు మరోసారి కఠిన పరీక్ష ఎదురుకానుంది. ఆదివారం రాత్రి 7 గంటలకు ఈ మ్యాచ్ జరగనుంది.రాంచీలో జరిగిన రెండో టీ20లో ఇరు జట్లు కలిపి ఏకంగా 501 పరుగులు చేశాయి. తొలుత భారీ స్కోరు చేసిన భారత్‌ను వెస్టిండీస్ దీటుగా ఎదుర్కొంది. 250 పరుగుల లక్ష్యాన్ని మరో ఓవర్ మిగిలి ఉండగానే ఛేదించి సంచలన విజయం సాధించింది. దీంతో భారత బౌలింగ్ వైఫల్యాలు మరోసారి చర్చనీయాంశమయ్యాయి. కోచ్ గౌతమ్ గంభీర్ కూడా బౌలర్ల ప్రదర్శనపై దృష్టి పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఇండోర్ పిచ్ కూడా బ్యాటర్లకు అనుకూలంగా ఉంటుందని అంచనా. చిన్న బౌండరీలకు తోడు మంచు ప్రభావం కూడా మ్యాచ్‌పై కీలక పాత్ర పోషించనుంది. దీంతో బౌలర్లు లైన్ అండ్ లెంగ్త్ తప్పకుండా బంతులు వేయాల్సి ఉంటుంది. ఫీల్డింగ్‌లోనూ చిన్న తప్పిదాలకు అవకాశం ఇవ్వకూడదు.రాంచీలో భారత పేసర్ మయాంక్ యాదవ్ పవర్‌ప్లేలో మూడు వికెట్లు తీసి ఆకట్టుకున్నాడు. అయితే షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్ ఇచ్చిన సులభమైన క్యాచ్‌ను వదిలేయడం భారత్‌కు భారంగా మారింది. ఆ సమయంలో 18 బంతుల్లో 38 పరుగులతో ఉన్న రూథర్‌ఫోర్డ్.. ఆ తర్వాత 37 బంతుల్లో 84 పరుగులు చేసి చెలరేగాడు. ఏడు సిక్సర్లు, ఏడు ఫోర్లతో విరుచుకుపడ్డాడు. కెప్టెన్ షాయ్ హోప్‌తో కలిసి 120 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. హోప్ కూడా అజేయ శతకంతో జట్టును గెలిపించాడు.ఈ సిరీస్‌లో హోప్ ఇప్పటికే రెండు సెంచరీలు సాధించడంతో భారత బౌలర్లకు అతడిని త్వరగా ఔట్ చేయడం కీలకం. మయాంక్‌కు అర్ష్‌దీప్ సింగ్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, శివమ్ దూబే, నమన్ ధీర్ నుంచి సహకారం అవసరం.మరోవైపు భారత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ తిరిగి ఫామ్‌లోకి రావడం జట్టుకు సానుకూలాంశం. ఇండోర్‌లో అజేయంగా 102 పరుగులు చేసిన అతడు.. రాంచీలో 18 బంతుల్లోనే 40 పరుగులు సాధించాడు. వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ కూడా 41 బంతుల్లో 82 పరుగులతో ఫామ్ అందుకున్నాడు. దీంతో యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీకి తుది జట్టులో అవకాశం రావడం కష్టంగా కనిపిస్తోంది.వెస్టిండీస్ మాత్రం రూథర్‌ఫోర్డ్, హోప్ ఫామ్‌తో ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగనుంది. రోస్టన్ చేజ్ కూడా రెండో టీ20లో మూడు వికెట్లు తీసి సత్తా చాటాడు. ఈ నేపథ్యంలో మూడో టీ20లో బ్యాటర్ల జోరు కొనసాగుతుందా భారత బౌలర్లు పుంజుకుంటారా అన్నది ఆసక్తికరంగా మారింది.

### మ్యాచ్ వివరాలు

మ్యాచ్: భారత్--వెస్టిండీస్ మూడో టీ20 తేదీ: ఆదివారం, అక్టోబర్ 11 సమయం: రాత్రి 7 గంటలకు వేదిక: హోల్కర్ స్టేడియం, ఇండోర్ ప్రత్యక్ష ప్రసారం: స్టార్ స్పోర్ట్స్, జియో హాట్‌స్టార్

## కోచ్‌తో గొడవ.. జాతీయ జట్టుకు ఫుట్‌బాల్ దిగ్గజం రొనాల్డో దూరం!



పోర్చుగల్ ఫుట్‌బాల్ స్టార్ క్రిస్టియానో రొనాల్డోకు ఎదురుదెబ్బ తగిలింది. జాతీయ జట్టు శిబిరం నుంచి ముందుగానే వెళ్లిపోవడంతో పోర్చుగీస్ ఫుట్‌బాల్ సమాఖ్య (ఎఫ్‌పీఎఫ్) అతడిపై క్రమశిక్షణ చర్యలు ప్రారంభించింది. ఈ కేసును అత్యవసరంగా విచారించాలని నిర్ణయించింది. అయితే, రొనాల్డోకు ఎలాంటి శిక్ష విధించాలనే దానిపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు.41 ఏళ్ల రొనాల్డో.. డెన్మార్క్‌తో నేషన్స్ లీగ్ మ్యాచ్‌కు ముందు జట్టు శిబిరాన్ని వీడాడు. జట్టులో తనకు ఎంతసేపు ఆడే అవకాశం ఇవ్వాలనే విషయంలో కోచ్ జార్జ్ జీసస్‌తో విభేదాలు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.ఈ వ్యవహారంపై అక్టోబర్ 9న క్రమశిక్షణ విచారణ ప్రారంభించినట్లు ఎఫ్‌పీఎఫ్ తెలిపింది. తొలుత రొనాల్డోపై తాత్కాలిక సస్పెన్షన్ విధించగా, ఆ తర్వాత మరో చర్య తీసుకున్నట్లు వెల్లడించింది. విచారణ పూర్తయ్యే వరకు వివరాలను బయటపెట్టబోమని స్పష్టం చేసింది.తాను జట్టు శిబిరం నుంచి వెళ్లిపోవడంపై రొనాల్డో ఇప్పటికే సహచర ఆటగాళ్లకు, పోర్చుగల్ అభిమానులకు క్షమాపణలు చెప్పాడు. తన తప్పునకు తగిన శిక్ష విధించాలని ఫుట్‌బాల్ సమాఖ్యను కోరాడు. జట్టు కెప్టెన్ అయినంత మాత్రాన చర్యల నుంచి మినహాయింపు ఉండకూడదని స్పష్టం చేశాడు.నార్వేతో జరిగిన నేషన్స్ లీగ్ మ్యాచ్‌లో పోర్చుగల్ 2-1తో గెలిచింది. అయితే, ఆ మ్యాచ్‌లో రొనాల్డోకు ఆడే అవకాశం రాలేదు. తనకు 30 నిమిషాలు ఆడే అవకాశం ఇస్తానని కోచ్ చెప్పి, ఆ తర్వాత మాట మార్చారని రొనాల్డో ఆరోపించాడు. అలాంటి ఒప్పందం ఏదీ లేదని కోచ్ ఖండించాడు.మరోవైపు, క్లబ్ ఫుట్‌బాల్‌లో రొనాల్డో మళ్లీ సత్తా చాటాడు. అల్ నస్ర్ తరఫున దిరియా జట్టుతో జరిగిన మ్యాచ్‌లో గోల్ చేసి, తన కెరీర్ గోల్స్ సంఖ్యను 980కి చేర్చాడు. ఈ మ్యాచ్‌లో అల్ నస్ర్ 3-0తో విజయం సాధించింది. ఇప్పుడు పోర్చుగల్ సమాఖ్య విచారణలో ఎలాంటి నిర్ణయం వస్తుందన్నది ఆసక్తికరంగా మారింది.

## 'మళ్లీ భారత్‌కు ఆడకపోయినా నాకేం నష్టం లేదు'.. షమీ సంచలన వ్యాఖ్యలు!



టీమిండియాలో చోటు దక్కకపోవడంపై సీనియర్ పేసర్ మహమ్మద్ షమీ కీలక వ్యాఖ్యలు చేశాడు. భారత జట్టుకు మళ్లీ ఆడే అవకాశం రాకపోతే అది తనకు నష్టం కాదని స్పష్టం చేశాడు. దేశవాళీ క్రికెట్‌లో తన అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడంపైనే దృష్టి పెట్టినట్లు తెలిపాడు.న్యూజిలాండ్ పర్యటనకు భారత టీ20 జట్టును ప్రకటించిన సెలెక్టర్లు.. నాలుగేళ్ల తర్వాత భువనేశ్వర్ కుమార్‌కు అవకాశం ఇచ్చారు. అయితే షమీకి మాత్రం చోటు దక్కలేదు. 2023 వన్డే ప్రపంచకప్, 2025 ఛాంపియన్స్ ట్రోఫీలో కీలక పాత్ర పోషించిన షమీ.. చివరిసారిగా 2025 మార్చిలో భారత్ తరఫున ఆడాడు. గాయాల నుంచి కోలుకుని దేశవాళీ క్రికెట్‌లో రాణిస్తున్నా జాతీయ జట్టులోకి ఎంపిక కావడం లేదు.భువనేశ్వర్‌కు అవకాశం రావడంపై స్పందించిన షమీ.. అతడికి మంచి అవకాశం దక్కిందని చెప్పాడు. అయితే అతడి ఎంపికతో తనకు సంబంధం లేదన్నాడు. ఎక్కడ ఆడే అవకాశం వచ్చినా తన అత్యుత్తమ ప్రదర్శన ఇస్తానని తెలిపాడు. ప్రస్తుతం రంజీ ట్రోఫీ మ్యాచ్‌పైనే తన దృష్టి ఉందని చెప్పాడు. గత రెండుమూడేళ్లుగా బాగా ఆడుతున్నా.. బెంగాల్ తరఫున తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకున్నా.. భారత జట్టులో చోటు దక్కడం లేదని పేర్కొన్నాడు.మరోవైపు, భారత మాజీ క్రికెటర్ వసీం జాఫర్ షమీకి మద్దతుగా నిలిచాడు. అతడిని టెస్టు, వన్డే జట్లలోకి తీసుకోవాలని సూచించాడు. ప్రపంచకప్ సమీపిస్తున్న వేళ షమీ లాంటి నాణ్యమైన బౌలర్‌ను పక్కనపెట్టడం సరికాదన్నాడు. బుమ్రా, షమీ, సిరాజ్ తన తొలి ఎంపికలని చెప్పాడు. టెస్టు జట్టులో షమీ పునరాగమనాన్ని చాలాకాలంగా ఎదురుచూస్తున్నానని తెలిపాడు. మరోసారి అతడికి అవకాశం దక్కకపోతే భారత జట్టులోకి తిరిగొచ్చే మార్గం మూసుకుపోవచ్చని అభిప్రాయపడ్డాడు.

# రొటీన్ సినిమాలకు చెక్ పెట్టి కొత్త ప్రయోగాలు చేస్తున్న కిరణ్ అబ్బవరం!



యువ నటుడిగా టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న కిరణ్ అబ్బవరం ఇప్పుడు జోరు పెంచారు. వైవిధ్యభరితమైన కథలతో ప్రేక్షకులను అలరిస్తున్న ఆయన, తాజాగా తన అప్‌కమింగ్ ప్రాజెక్టులకు సంబంధించి ఎన్నో ఆసక్తికరమైన విశేషాలను పంచుకున్నారు. ఒకవైపు కమర్షియల్ హంగులతో పాటు, మరోవైపు సరికొత్త జోనర్లలో నటిస్తూ తన కెరీర్‌ను పరుగులు పెట్టిస్తున్నారు. గతంలో వచ్చిన 'మీటర్' సినిమా ఫ్లాప్ కావడం తనకెంతో నేర్పించిందని, రొటీన్ కథలను ప్రేక్షకులు ఆదరించరనే సత్యాన్ని ఆ సినిమా ద్వారా గ్రహించానని కిరణ్ ఓపెన్‌గా చెప్పారు. ఇకపై ప్రతి విషయంలోనూ ఆత్మవిమర్శ చేసుకుంటూ ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే ఆయన స్వీయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'రియాలిటీ' మధ్యతరగతి యువకులు పెళ్లి విషయంలో ఎదుర్కొనే ఒత్తిళ్లు, తక్కువ బడ్జెట్‌లో వివాహం చేసుకోవాలనుకునే కుర్రాడి కష్టాల ఆధారంగా ఈ సినిమా వినోదాత్మకంగా రానుంది. డిసెంబర్ 25న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. కేవలం సినిమాలకే పరిమితం కాకుండా డిజిటల్ వరల్డ్‌లోకి కూడా అడుగుపెడుతున్నారు కిరణ్. 'డియర్ కామ్రేడ్' ఫేమ్ భరత్ కమ్మ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'గువ్వల చెరువు ఘాట్' అనే వెబ్ సిరీస్‌తో ఆయన ఓటీటీలోకి ఎంట్రీ ఇస్తున్నారు. 1980ల నాటి రాజకీయ నేపథ్యంతో ఎనిమిది ఎపిసోడ్లుగా రూపొందుతున్న ఈ సిరీస్‌లో ఆయన జర్నలిస్ట్‌గా కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇక భారీ చిత్రాల విషయానికొస్తే.. 'కాంతార: చాప్టర్-1'కి పని చేసిన శ్రీకాంత్ పుప్పాల డైరెక్షన్‌లో 'ఇంద్రపుత్ర' సినిమా చేస్తున్నారు. ఇది పీరియాడిక్ డ్రామా కాదని, కేవలం తొలి 15 నిమిషాలు మాత్రమే మైథలాజికల్ టచ్ ఉండే నేటి తరపు కథ అని ఆయన క్లారిటీ ఇచ్చేశారు. అలాగే తనే స్వయంగా నిర్మాతగా వ్యవహరిస్తున్న 'హతః' అనే హారర్ థ్రిల్లర్ సినిమా ప్రేక్షకులను సీట్ల అంచున కూర్చోబెట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మొత్తానికి వైవిధ్యమైన కథలతో కిరణ్ అబ్బవరం చేస్తున్న ఈ కొత్త ప్రయోగాలు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి.

# కామ్రేడ్ కల్యాణ్ మూవీ.. రెండో రోజు ఊహించని కలెక్షన్స్..!




శ్రీ విష్ణు హీరోగా వచ్చిన లేటేస్ట్ మూవీ కామ్రేడ్ కల్యాణ్. ఈ చిత్రంలో మహిమ నంబియార్ హీరోయిన్ నటించింది. ఈ సినిమాకు జానకీరామ్ దర్శకత్వంలో తెరకెక్కించారు. ప్రస్తుతం ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద సందడి చేస్తోంది. మొదటి రోజు పాజిటివ్ టాక్ రాకపోయినప్పటికీ.. వసూళ్లపరంగా రాణించింది. మొదటిరోజు రూ.4.5 కోట్ల గ్రాస్ కలెక్షన్ వచ్చినట్లు వెల్లడించారు. అయితే రెండో రోజు ఈ చిత్రం వసూళ్లపరంగా దూసుకెళ్లింది. ఫస్ట్ డే కేవలం రూ.4.5 కోట్లు మాత్రమే రాబట్టిన ఈ మూవీ.. రెండో రోజు ఊహించని కలెక్షన్స్ సాధించింది. శనివారం ఒక్కరోజే రూ.8 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. రెండో రోజుల్లో కలిపి ప్రపంచవ్యాప్తంగా రూ.12 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్స్ వసూలు చేసింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ ప్రత్యేక పోస్టర్ రిలీజ్ చేశారు మేకర్స్.

కామ్రేడ్ కల్యాణ్ కథేంటంటే..

'కామ్రేడ్ కళ్యాణ్' విషయానికొస్తే 90వ దశకంలోని ఆంధ్రా ఒడిశా సరిహద్దు ప్రాంతం. ఓ మాదిరిగా చదువుకున్న తాడికొండ కళ్యాణ్ (శ్రీవిష్ణు).. ఊరిలో ఓ థియేటర్‌ని లీజుకు తీసుకుని నడిపిస్తుంటాడు. అప్పుడే అక్కడి అడవుల్లో నక్సలైట్ దళాల ఏరివేత కోసమని ప్రత్యేకంగా ఐపీఎస్ అధికారి జార్జ్‌కుట్టి (షైన్ టామ్ చాకో) వస్తాడు. మాస్టార్ (సాయిచంద్) దళానికీ, జార్జ్‌కుట్టీకి మధ్య యుద్ధం కొనసాగుతుండగానే, ఆ ఊరిలోకి ఒరియా అమ్మాయి సితారదేవి (మహిమా నంబియార్) తన తల్లిదండ్రులతో కలిసి వస్తుంది. ప్రాణాపాయ స్థితిలో ఉన్న తన తల్లి సరస్వతమ్మ (రాధికా శరత్‌కుమార్)ని కాపాడిన సితారని చూసి తొలి చూపులోనే కళ్యాణ్ ప్రేమలో పడతాడు. ఆమెతో కలిసి జీవితాన్ని పంచుకోవాలనుకుంటాడు. సితార కోసం చేసిన కొన్ని పనుల వల్ల థియేటర్‌ని నడిపే కళ్యాణ్.. కామ్రేడ్ కళ్యాణ్ అవుతాడు. పోలీసులకు మోస్ట్ వాంటెడ్‌గా మారిపోతాడు. అడవిలోని అన్నలకు, కళ్యాణ్‌కు సంబంధమేంటి? తన ప్రేయసి సితార కుటుంబాన్ని కష్టాల నుంచి గట్టెక్కించాడా? సితార కుటుంబం కష్టాల్లో కూరుకుపోవడానికి కారణమేమిటి? అనేది మిగతా స్టోరీ.

# రవితేజ కొత్త సినిమా టైటిల్ ఖరారు.. 'తులాభారం'తో వస్తున్న మాస్ మహారాజా!




మాస్ మహారాజా రవితేజ, విభిన్న చిత్రాల దర్శకుడు వివేక్ ఆత్రేయ కలయికలో రాబోతున్న కొత్త సినిమా టైటిల్‌ను చిత్ర బృందం ప్రకటించింది. ఈ చిత్రానికి 'తులాభారం' అనే ఆసక్తికర టైటిల్‌ను ఖరారు చేస్తూ, ఒక ప్రత్యేకమైన టైటిల్ డాక్యుమెంటరీని విడుదల చేసింది. ఈ వినూత్న ప్రకటనతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. బ్రిడ్జ్ ప్రొడక్షన్స్ పతాకంపై ఈ సినిమా తెరకెక్కుతోంది. వివేక్ ఆత్రేయ తనదైన శైలిలో కథను సిద్ధం చేయగా, రాక్‌స్టార్ వివేక్ సాగర్ సంగీతం అందిస్తున్నారు. రవితేజ మార్క్ ఎనర్జీ, వివేక్ ఆత్రేయ సృష్టించే బలమైన పాత్రలు కలిసి ప్రేక్షకులకు కొత్త అనుభూతినిస్తాయని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. తాజాగా విడుదల చేసిన 'తులాభారం' టైటిల్ డాక్యుమెంటరీ సినిమాపై క్యూరియాసిటీని మరింత పెంచుతోంది. ఇందులో చిత్ర నిర్మాణం, నేపథ్యానికి సంబంధించిన కొన్ని విశేషాలను పంచుకున్నారు. ఈ సినిమాలో రవితేజ సరసన ప్రియాంక మోహన్, అనశ్వర రాజన్ కథానాయికలుగా నటిస్తుండగా, జేడీ చక్రవర్తి, తరుణ్ భాస్కర్ కీలక పాత్రలు పోషించనున్నట్లు మేకర్స్ తెలిపారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే అధికారికంగా వెల్లడిస్తామని చిత్ర బృందం పేర్కొంది.

# ఎన్టీఆర్ -- ప్రశాంత్ నీల్ 'డ్రాగన్' షూటింగ్‌పై క్రేజీ అప్‌డేట్.. నవంబర్ నుంచి కొత్త షెడ్యూల్ షురూ!



టాలీవుడ్ మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్ అయిన 'డ్రాగన్' మూవీ కోసం యంగ్ టైగర్ ఎన్టీఆర్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే మాస్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు సంబంధించి చిత్ర యూనిట్ నుంచి ఒక ఆసక్తికరమైన వార్త ఫిల్మ్ సర్కిల్స్‌లో వైరల్ అవుతోంది. గాయం నుంచి కోలుకుంటున్న తారక్ త్వరలోనే మళ్లీ సెట్స్‌లోకి అడుగుపెట్టేందుకు సన్నాహాలు చేస్తున్నారు. హైదరాబాద్‌లోని ప్రముఖ అల్యూమినియం ఫ్యాక్టరీలో ఈ చిత్రం కోసం ఒక భారీ సెట్‌ను ఇప్పటికే నిర్మించారు. నవంబర్ మొదటి వారం నుంచి ఈ సెట్‌లో 'డ్రాగన్' కొత్త షెడ్యూల్ ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. ఈ షెడ్యూల్‌లో ఎన్టీఆర్‌తో పాటు చిత్రంలోని ఇతర ప్రధాన తారాగణంపై కొన్ని కీలకమైన, ఉత్కంఠభరితమైన సన్నివేశాలను తెరకెక్కించనున్నారు. ఇదిలా ఉంటే, ప్రశాంత్ నీల్ సినిమాలలో ఇప్పటివరకు విజువల్స్ అన్నీ ప్రధానంగా డార్క్, బ్లాక్ అండ్ గ్రే షేడ్స్‌లో ఉండటం తెలిసిందే. అయితే, ఎన్టీఆర్‌తో తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో మాత్రం ఒక ప్రత్యేకత ఉండబోతోందని టాక్. ఈ సినిమాలో వచ్చే ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్స్ పూర్తిగా కలర్‌ఫుల్‌గా, సరికొత్త విజువల్ వండర్‌లా సాగుతాయని ప్రచారం జరుగుతోంది. మైత్రీ మూవీ మేకర్స్ మరియు ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, రాక్ స్టార్ రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. తారక్ కెరీర్‌లో మరో సరికొత్త మైలురాయిగా నిలవబోతున్న ఈ సినిమాపై అంచనాలు రోజురోజుకూ తారాస్థాయికి చేరుకుంటున్నాయి.



# విజయ్ దేవరకొండ రుద్రతాండవం.. రణబాలిలో ఈ సాంగ్ చూశారా..?

తెలుగు సినీ ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'రణబాలి' ఒకటి. విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా నటిస్తున్న ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో సినిమా ప్రమోషన్స్‌ను మరింత జోరుగా నిర్వహిస్తున్న మేకర్స్.. తాజాగా రెండో పాట 'కోబలి'ని విడుదల చేశారు.

**రణబాలి నుంచి రెండో పాట**

విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న ప్రధాన పాత్రల్లో నటించిన 'రణబాలి' అక్టోబర్ 16న ప్రేక్షకుల ముందుకు రానుంది. సినిమా విడుదల తేదీ దగ్గరపడుతున్న నేపథ్యంలో చిత్ర బృందం ప్రమోషన్స్‌ను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా ముందుగా స్పాటిఫైలో విడుదలైన 'కోబలి' పాట లిరికల్ వీడియోను తాజాగా యూట్యూబ్‌లోనూ విడుదల చేశారు. 'కోబలి' పాట పవర్‌ఫుల్‌గా సాగుతూ ఆకట్టుకుంటోంది. అర్థవంతమైన సాహిత్యం ఈ పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. అజయ్-అతుల్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. సినిమా విడుదలకు ముందు వచ్చిన ఈ రెండో పాటతో 'రణబాలి'పై ప్రేక్షకుల్లో ఆసక్తి మరింత పెరిగే అవకాశం ఉంది.

PUBLISHED AND OWNER BY LINGALA NARENDER Published at 10-1-1-/A, THRIMURTHY COLONY,PRIYADARSHINI PARK BESIDE,SAROOR NAGAR,RANGAREDDY District TELANGANA - 500035. Printed at SMILYSONLINE 6-7-48,VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District,TELANGANA - 500070. EDITOR LINGALA NARENDER RNI NO. : TGTEL/25/A0357 ,CELL : 9010880040